
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 01, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 01 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## 400 కేజీల యురేనియం ఎత్తుకొచ్చేయండి?! : ట్రంప్



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.
- అదే జరిగితే, ట్రంప్ నిప్పుతో చెలగాటం ఆడినట్లే అవుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇరాన్ అణు కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయన పలు మార్లు స్పష్టంగా చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అదే జరిగితే, ట్రంప్ నిప్పుతో చెలగాటం ఆడినట్లే అవుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. మిగతా 2లో

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తాం




- రష్యాలోని అత్యంత కీలకమైన ఉస్ట్-లుగా చమురు ఎగుమతి టెర్మినల్‌పై ఉక్రెయిన్ మరోసారి డ్రోన్లతో విరుచుకుపడింది.
- గత వారం రోజుల్లో ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది మూడోసారి.

రష్యాలోని అత్యంత కీలకమైన ఉస్ట్-లుగా చమురు ఎగుమతి మిగతా 2లో

## మోజ్తాబా ఖమేనీ లేఖ విడుదల



- ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ కీలక ప్రకటన విడుదల చేశారు. అమెరికా చేస్తున్న దురాక్రమణ ఖండించి ఇరాన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఇరాక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ కీలక ప్రకటన విడుదల చేశారు. అమెరికా చేస్తున్న దురాక్రమణ ఖండించి ఇరాన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఇరాక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి



- దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు.
- దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు.
- న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మిగతా 2లో

- శాసనసభ్యుల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు సభలో సీఎం రేవంత్ రెడ్డి
- విపక్ష సభ్యులు వచ్చే ఏడాదైనా క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచన
- మనిషన్నాక ఎంతో కొంత కళాపోషణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.
- తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక మరియు అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను మరియు వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు.
- అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## రైతులను ఆదుకునేందుకు కనీస

# మద్దతు ధర చట్టం

**ఇక కల్తీ మాఫియా ఖేల్ ఖతం**

**ఎంతో కొంత కళా పోషణ ఉండాలి**

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**అక్రమ నిల్వలపై కఠిన చర్యలు..**

తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక మరియు అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను మరియు మిగతా 2లో




## ఆందోళన చేయాల్సిన మేము చేతులు ముడుచుకోవాల్సి వస్తోంది



- సభలో ప్రజల సమస్యలు పక్కదారి పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు వాడుతూ బీజేపీ సభ్యులు గందరగోళం చేస్తున్నారని సీపీఐ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు.
- అసెంబ్లీ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు చేస్తూ పలు శాఖల పనితీరుపై చురకలు వేశారు.
- ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఆర్థికశాఖ వద్దకు రాగానే పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సభలో ప్రజల సమస్యలు పక్కదారి పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు వాడుతూ బీజేపీ సభ్యులు గందరగోళం చేస్తున్నారని సీపీఐ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు. మిగతా 2లో

## అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా

# విచారణకు సిద్ధమా

**సిట్టింగ్ జడ్జితో ఓకే: హరీశ్**

- సీబీసీఐడీ, హౌస్ కమిటీ వద్దు: హరీశ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు, బావమరిదితోపాటు తన సోదరుడు, బావమరిది, కుటుంబ సభ్యులపై సీబీసీఐడీ, హౌస్ కమిటీతో కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రకటించారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు, బావమరిదితోపాటు తన సోదరుడు, బావమరిది, కుటుంబ సభ్యులపై సీబీసీఐడీ, హౌస్ కమిటీతో కాకుండా మిగతా 2లో

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములపై మోదీ ధ్వజం



- అధికారం దక్కితే జేబులు నింపుకోవడమే
- ఈసారి కేరళలో ఎన్డీఏ విజయం తథ్యం
- యువత, మహిళలు, రైతులు ఆదరిస్తున్నారు
- పాలక్కాడ్ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగం


సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళను విచ్చలవిడిగా లూటీ చేశాయని ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. "రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అసలైన ఎ-టీమ్. అంతే తప్ప మిగతా 2లో

## జీవో నం.317 ద్వారా వేలాది మంది

# ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు

**మీరు పదే పదే నొక్కి చెప్పారు.. గుర్తుందనే అనుకుంటున్నా**

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు.
- '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మిగతా 2లో

## బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా?




- కేటీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు
- అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదన్నారు.
- కేవలం హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ మిగతా 2లో

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.
- రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఆయన పర్యటించారు.
- వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు.
- సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు.
- భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు.

## భూ కబ్జా.. పొంగులేటి శ్రీనివాస్, హర్షా రెడ్డిపై

# గవర్నర్‌కు ఫిర్యాదు

**కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారు: కేటీఆర్**

**గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ బృందం..**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఈరోజు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయి



- బీఆర్ఎస్ హయాంలోనే దోపిడీ
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు.
- గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మిగతా 2లో

## 400 కేజీల యురేనియం ఎత్తుకొచ్చేయండి?! : ట్రంప్

ఇరాన్ అణు కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయన పలు మార్లు స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు ఆ దిశగా ఆయన ప్రయత్నాలు మరింత వేగవంతం చేస్తున్నారు.తాజా సమాచారం ప్రకారం, ఇరాన్‌లోని 450 కిలోలకుపైగా యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా సైనిక చర్యను పరిశీలిస్తున్నారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే, అమెరికా సైనికులు ఇరాన్ భూభాగంలోకి ప్రవేశించి అత్యంత ప్రమాదకరమైన ఆపరేషన్‌ను నిర్వహించాల్సి ఉంటుంది.ట్రంప్ ప్రభుత్వం ఉన్నత స్థాయి చర్చల్లో, ఇరాన్‌లో ఉన్న 453.5 కిలోల యురేనియంను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా సైనిక దళాలను పంపే యోచనలో ఉందని తెలుస్తోంది. ఈ నిర్ణయం తీసుకుంటే, అమెరికా సైనికులు ఇరాన్‌లో కొన్ని రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉండాల్సి రావచ్చు.

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తాం

టెర్మినల్‌పై ఉక్రెయిన్ మరోసారి డ్రోన్లతో విరుచుకుపడింది. గత వారం రోజుల్లో ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది మూడోసారి. అర్ధరాత్రి జరిగిన ఈ మెరుపు దాడిలో టెర్మినల్ వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ పరిణామం రష్యా చమురు ఎగుమతులకు కోలుకోలేని దెబ్బ తీసింది.ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్పందిస్తూ.. ఉస్ట్-లుగా టెర్మినల్ ఎగుమతి సామర్థ్యంలో దాదాపు 60% ప్రస్తుతం దెబ్బతిన్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉక్రెయిన్ రాత్రికి రాత్రే సుమారు 345 డ్రోన్లను రష్యాపైకి ప్రయోగించింది.అంతర్జాతీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా చమురు రంగానికి ఎదురైన అత్యంత తీవ్రమైన ముప్పు ఇదే. రష్యా ఎగుమతి సామర్థ్యంలో ప్రస్తుతం సుమారు '40%' నిలిచిపోవడంతో రష్యా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.కాగా, రష్యా తమ ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, తాము కూడా రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తామని జెలెన్ స్కీ చెప్పారు. ఈ దాడులకు ప్రతీకారంగా రష్యా కూడా ఉక్రెయిన్‌పై భీకర దాడులు ప్రారంభించింది. సుమారు 400 మిసైళ్లు, డ్రోన్లతో ఉక్రెయిన్‌లోని ఖార్కివ్, ఒడెస్సా ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసింది.

## మోజ్తాబా ఖమేనీ లేఖ విడుదల

ఈ మేరకు ఆయన పేరుతో ఒక లేఖ విడుదల చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ బ్రతికి ఉన్నారో లేదో తెలియదు అని అన్నారు. అమెరికా జరిపిన దాడిలో ఆయన తీవ్రంగా గాయపడి ఉండవచ్చు అని తెలిపారు. ఈ నేపథ్యంలో మోజ్తాబా ఖమేనీ ఇరాక్‌కు ధన్యవాదాలు తెలుపుతూ లేఖ విడుదల చేశారు.ఆ లేఖలో " అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధంలో మా దేశానికి మద్దతుగా నిలిచిన ఇరాక్ మత గురువు గ్రాండ్ అయతుల్లా అలీ సిస్తానీకి, అలాగే ఇరాక్ ప్రజలకు ధన్యవాదాలు". అని లేఖలో పేర్కొన్నారు. ఇరాన్‌పై జరుగుతున్న దురాక్రమణను వ్యతిరేకిస్తూ ఇరాక్ స్పష్టమైన స్టాండ్ తీసుకోవడాన్ని అభినందించారు.కాగా ఆయతుల్లా ఖమేనీ మరణం తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ మూడవ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుంచి నేటి వరకూ మొజ్తబా ఖమేనీ ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు. ఆయన కేవలం కొన్ని రాతపూర్వక ప్రకటనలు మాత్రమే విడుదల చేశారు. గతంలో జరిగిన వైమానిక దాడిలో ఆయన గాయపడ్డారని, ప్రస్తుతం కోలుకుంటున్నారని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది.

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగానే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందని, అయితే ఆ ఉత్తర్వులే రాజ్యాంగ విరుద్ధమని మంద కృష్ణ విమర్శించారు. అవి వివక్షతో కూడుకున్నవని, దళితుల హక్కులను కాలరాసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కుల వ్యవస్థ వల్ల అత్యంత దారుణంగా నష్టపోయింది దళితులేనని, పశువుల కంటే హీనంగా చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొనే సామాజిక వివక్ష పోదని, అందుకే ఎస్సీ హోదా కొనసాగించాలని కోరారు.దేశంలోని కుల వ్యవస్థలో బ్రాహ్మణేతర వర్గాలన్నీ బాధితులేనని మంద కృష్ణ పేర్కొన్నారు. "ఈ వ్యవస్థలో ఏ రెండు కులాల మధ్య సామాజిక సామరస్యం లేదు. కానీ అన్ని కులాల మీద ఆధిపత్యం చెలాయిస్తూ, గౌరవం పొందుతున్నది మాత్రం బ్రాహ్మణ వ్యవస్థే" అని ఆయన ఆరోపించారు. అసమానతలను కోరుకునే వారే కుల వ్యవస్థ ఉండాలని కోరుకుంటారని, సమానత్వాన్ని కాంక్షించే వారు కుల నిర్మూలన కోసం పోరాడతారని తెలిపారు.కుల వ్యవస్థ రద్దుపై ఏ రాజకీయ పార్టీకి ఏ విధమైన అభిప్రాయం ఉందో బహిరంగంగా వెల్లడించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. అంటరానితనం ఏ వ్యవస్థ నుంచి పుట్టిందో పార్టీలు స్పష్టం చేయాలన్నారు. కుల వ్యవస్థను రద్దు చేసేందుకు ఏ పార్టీ లేదా సంస్థ ముందుకు వచ్చినా, ఎమ్మార్పీఎస్ తరఫున వారికి అండగా నిలబడతామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉందని, దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.దళితులు క్రిస్టియన్?గా మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.

## ఆందోళన చేయాల్సిన మేము చేతులు ముడుచుకోవాల్సి వస్తోంది

అసెంబ్లీ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు చేస్తూ పలు శాఖల పనితీరుపై చురకలు వేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఆర్థికశాఖ వద్దకు రాగానే పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో నిధులు ఎక్కువ వస్తున్నాయనే ప్రచారం సరికాదని, ముగ్గురు మంత్రులకే వస్తున్నట్లు ఉందని, తన నియోజకవర్గానికి ఏమాత్రం నిధులు రావడం లేదని, అభివృద్ధి జరగడం లేదని ప్రజలు ఎక్కడికక్కడే నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్?పార్టీతో పొత్తు ఉండటంతో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నామని, ఆందోళన చేయాల్సిన తాము చేతులు ముడుచుకుని ఉండాల్సి వస్తోందన్నారు. అసమర్థ నాయకులుగా విమర్శలు వస్తున్నాయని, ప్రజలకు వద్దకు వెళ్లాలంటే వెనకడుగు వేయాల్సి వస్తోందన్నారు.మంత్రులు మధ్య సమన్వయం లేదని, ఒకరి ప్రతిపాదనలు పంపితే మరో మంత్రి పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాను రెండున్నర ఏళ్లుగా మంత్రులు చుట్టూ తిరిగి ఆలసిపోతున్నామని, పనులు కావడం లేదన్నారు. రాష్ట్రంలో వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైతుందని, ప్రాథమిక కేంద్రాల్లో వైద్యులు, నర్సులు, మందులు అందుబాటులో లేవని, పేదలు కార్పరేట్?ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో లక్ష రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. అదే విధంగా విద్య రంగం పరిస్థితి ఏమాత్రం బాగా లేదని, సరిపడ పాఠశాలలు లేవని, విద్యార్థులు లేని చోట స్కూళ్లు ఉండటంతో ఉన్నచోట లేకపోవడం బాధకరమన్నారు. సింగరేణి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని, పెండింగ్?పెట్టడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో మంది పదవి విరమణ చేస్తే ఇప్పటివరకు వారికి రావాల్సి బెనిఫిట్?చెల్లించకపోవడం ఆత్మహత్యకు పాల్పడుతున్నరని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా?

సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదన్నారు. కేవలం హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితమయ్యారని చెప్పారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో సంజయ్ ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ... 'కేటీఆర్ అతిపెద్ద అవినీతిపరుడు. బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా? కేటీఆర్ సంగతి తెలిసినా రేవంత్ ఎందుకు కాపాడుతున్నారు? కేటీఆర్, రేవంత్ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి'అని నిలదీశారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయి. హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా ఇస్తున్నారు. రేవంత్‌కు కాళేశ్వరం, హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై లేదు. ఎందుకంటే ఫార్ములా--ఈ కేసు, డ్రగ్స్, ఫాంహౌజ్ కేసులపై మాట్లాడటం లేదు. కేటీఆర్, కవిత మధ్య సంధి కుదుర్చేందుకు రేవంత్ యతి?నస్తున్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని రేవంత్ భావిస్తున్నారు'అని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రేవంత్ డబ్బులు సమకూరుస్తున్నారని, కర్ణాటక నుంచి డబ్బులు వెళ్లడం లేదని పేర్కొన్నారు.

## రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయి

బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు. గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మౌనం బలహీనత కాదని, పస లేని ఆరోపణలతో బీఆర్ఎస్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పినట్లు తెలిసింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బండారం బయటపడుతుందనే కొత్వాల్‌గూడ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశాన్ని తెరమీదకు తెచ్చిన తీరును కాంగ్రెస్ ఎమ్మెల్యేల వద్ద మంత్రి ప్రస్తావించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ హయాంలోనే 2022-23లో బుద్వేల్‌లో 100 ఎకరాల భూమిని హెచ్ఎండీఏ వేలం వేసిందని, ఆ వంద ఎకరాలను లేఅవుట్ చేసేందుకు ఎన్‌సీసీ కంపెనీకి హెచ్ఎండీఏ పనులు అప్పగించిందని తెలిపారు. ఎన్‌సీసీ కంపెనీ లేఅవుట్ వేసే సమయంలో పెద్ద పెద్ద బండరాళ్లను తొలగించి కొత్వాల్‌గూడలో డంప్ చేసిందని, వృథాగా పడి ఉన్న వాటిని హెచ్ఎండీఏ ద్వారా క్రషింగ్ చేసేందుకు తిరుమల మెటల్ ఇండస్ట్రీ అనుమతి పొందినట్లు పొంగులేటి ప్రస్తావించారని తెలిసింది. ఆ సంస్థ క్రషింగ్ చేసిన మెటీరియల్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ రోడ్డు పనులకు వినియోగించేదని, ఇందుకోసం రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయని పేర్కొన్నట్లు తెలిసింది. రాయల్టీ కింద 2025 డిసెంబరు 18న రూ.1.52 కోట్లు, మరోసారి రూ.1.22 కోట్లు గనుల శాఖకు చెల్లించినట్లు రాఘవ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన వివరాలను కూడా పొంగులేటి కాంగ్రెస్ సభ్యులకు వివరించారని, ఈ విషయంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని, విద్యుత్తు బిల్లులు, ఇతర అనుమతులు తిరుమల క్రషర్స్ పేరుతో ఉన్నాయని చెప్పినట్లు సమాచారం.

# రైతులను ఆదుకునేందుకు కనీస మద్దతు ధర చట్టం..

వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు. అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈగల్, హైడ్రా తరహాలోనే ఈ కొత్త వ్యవస్థకు కూడా విస్తృత అధికారాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించనున్నట్లు సమాచారం.రైతుల సమస్యలపైనా సీఎం స్పందించారు. పంటలకు ధర నిర్ణయించే అవకాశం రైతులకు లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఈ దళారీ వ్యవస్థకు చరమగీతం పాడి, రైతులకు సరైన న్యాయం చేసేందుకే తాము కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. ఈ చట్టం రైతు హక్కులను కాపాడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ ఉంచడంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే పెద్ద నేరమని ఆయన వ్యాఖ్యానించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే అక్రమ నిల్వదారులను వదిలిపెట్టబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.మనిషన్నాక ఎంతో కొంత కళాపోషణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రెండు రోజులపాటు నిర్వహించిన శాసన సభ్యుల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు సభ రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... చాలామంది ప్రజా ప్రతినిధులు తమలో ఉన్న ప్రతిభను మర్చిపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో శాసనసభ్యులకు క్రీడా పోటీలు నిర్వహించే వారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సంప్రదాయాన్ని కొనసాగించలేదన్నారు. శాసనసభ్యుల క్రీడా పోటీలను కొందరు రాజకీయం చేసి బహిష్కరించారని, కనీసం వచ్చే సంవత్సరమైనా పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాల వైపు వెళ్తూ.. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పలువురు శాసన సభ్యులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు. విజేతలు వీరే.. : క్రికెట్‌లో మంత్రి శ్రీహరి జట్టు విజయం సాధించగా.. బ్యాడ్మింటన్‌లో రాందాస్ నాయక్, ఆదినారాయణ జోడి విజయం సాధించింది. టేబుల్ టెన్నిస్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపొందారు. పవర్ లిఫ్టింగ్ 63 కేజీల విభాగంలో శంకర్ నాయక్, 93 కేజీల విభాగంలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, 105 కేజీల విభాగంలో అనిరుధ్ రెడ్డి విజయం సాధించారు. శాసనసభ్యుల కోసం రవీంద్ర భారతిలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అట్టహాసంగా జరిగాయి. దుర్యోధనుడి వేషధారణలో మంత్రి వాకిటి శ్రీహరి పలికిన డైలాగులు, గంభీరమైన నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కట్టప్ప పాత్రలో శంకర్ నాయక్ ఒదిగిపోగా, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు గిరిజన సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గిరిజన పాటలకు హుషారుగా డ్యాన్స్ చేయగా.. రామచంద్రనాయక్ తనదైన స్టెప్పులు వేశారు.'రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన మైనింగ్ లావాదేవీలపై సమగ్ర విచారణను సీబీసీఐడీకి అప్పగిస్తూ ఆదేశాలిచ్చాం. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీసీఐడీ విచారణ సక్రమంగా జరగదనే అనుమానం వారికి (ప్రతిపక్షం) ఉంటే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీఐ విచారణ కావాలా? సీబీఐ విచారణ కావాలని వారిని అడగమనండి. అడిగితే వేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మైనింగ్ అక్రమాలపై సభాసంఘం వేయాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలోని పోడియం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆదివారం సైతం ఆందోళనకు దిగిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ తీరును తూర్పారపట్టారు. సభలో బీఆర్ఎస్ పప్పులు ఉడకవని... వారి మంత్రాలకు చింతకాయలు రాలవని ధ్వజమెత్తారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన వారు గానీ, తన కుటుంబంగానీ ఏమైనా అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం ఉంటే సీబీసీఐడీకి ఆధారాలు సమర్పించాలని అన్ని పార్టీల సభ్యులకు సీఎం సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సంబంధించిన మైనింగ్ లావాదేవీల్లో అక్రమాలు చేసినట్లు ఆధారాలున్నా సీబీసీఐడీకి ఇవ్వాలని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మైనింగ్ లావాదేవీలపైనా విచారణ జరుపుతామని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు సీబీసీఐడీకి సహకరించాలన్నారు. హరీశ్‌రావు కారణంగా ఇరుకునపడ్డానని కేటీఆర్ ఆగ్రహంగా ఉన్నారంటూ చురకలంటించారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్ విషయంలో 2025లో వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మైనింగ్ శాఖ పన్నులు రాబట్టుకుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకున్నాం. ఇంత పారదర్శకంగా మేం తీసుకున్న చర్యలను అభినందిస్తే మా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేసేవారు. మా ప్రభుత్వం ఇచ్చిన నోటీసు తీసుకొచ్చి వాళ్లేదో కనిపెట్టినట్లు మాట్లాడుతున్నారు. దానిపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మూడు సభాసంఘాలు వేసి బ్లాక్‌మెయిల్ చేసి ఆస్తులు గుంజుకున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ లబ్ధి పొందారు. వారిలా హౌస్ కమిటీ వేసి రాజకీయ లబ్ధి పొందాలని మేం చూడలేదు. హౌస్ కమిటీ వేసినా నివేదికను మళ్లీ ఏదో ఒక ప్రభుత్వ విచారణ సంస్థకు ఇవ్వాల్సిందే. అందుకే మేం నేరుగా సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం'అని సీఎం రేవంత్ చెప్పారు. 'తెలంగాణ సాధిస్తే దళితుడిని సీఎం చేస్తానని నాడు కేసీఆర్ చెబితే ప్రజలు నమ్మి ఓట్లేశారు. కానీ దళితులకు సీఎం పదవి చేతకాదు.. దొర మాత్రమే సీఎం కావాలని దళితులను నట్టేట ముంచాడు. 2018 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక కేవలం కొప్పుల ఈశ్వర్‌కు మంత్రి పదవి ఇచ్చాడు. విద్యావంతుడైన భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేతను చేస్తే సంవత్సరం తిరగకముందే ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయినా సహనం కోల్పోకుండా ఆయన పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. అలాంటి ఆయన్ను డిప్యూటీ సీఎంగా, ఆర్థిక మంత్రిగా చేస్తే దాన్ని కూడా సహించట్లేదు. దొరలు మాత్రమే పాలించే తెలంగాణలో దళితుడు బడ్జెట్ ప్రవేశపెడతాడా అని ఉప ముఖ్యమంత్రిని అవమానించేలా వ్యవహరిస్తున్నారు. దళితులపై ప్రేమ కాదు.. కనీసం మానవత్వం కూడా చూపట్లేదు'అని సీఎం రేవంత్ మండిపడ్డారు.

# భూ కబ్జా.. పొంగులేటి శ్రీనివాస్, హర్షా రెడ్డిపై గవర్నర్‌కు ఫిర్యాదు

నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు. సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు. భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. నిజాం కాలం నాటి భూములను కూడా ఈ జాబితాలోకి చేర్చి, రైతులను భయాందోళనలకు గురిచేసి, భూములు గుంజుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు త్వరలోనే గవర్నర్‌ను కలుస్తామని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్, భూ కుంభకోణాలపై కేవలం సీబీసీఐడీ విచారణ సరిపోదని, వెంటనే సభా సంఘాన్ని (హౌస్ కమిటీ) వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని... పొంగులేటి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీబీసీఐడీ విచారణ పేరుతో మంత్రిని కాపాడే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు.ఇదే సమయంలో పోలీసులకు కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. "పాలకుల ఒత్తిడికి లొంగి అక్రమాలకు సహకరిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు" అని హెచ్చరించారు. అక్రమాలకు అండగా నిలవవద్దని, ప్రజల పక్షాన ఉండాలని పోలీసులను కోరారు. బాధితుల పేర్లు బయటపెట్టకుండా బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు.రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని ఆ భూ యజమానుల ఇంటికి వెళ్లి మంత్రి, మంత్రి కుమారుడు హర్ష బెదిరించారని ఆరోపించారు. వట్టినాగులపల్లిలో పొంగులేటి కుమారుడు కబ్జాకు యత్నించారని ఆరోపణలు ఉన్న భూమిని ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూ యజమానులతో కలిసి మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఈ భూమిని తన సొంతం చేసుకునేందుకు మంత్రి స్వయంగా బెదిరించడంతో పాటు అధికారుల ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. 60 ఏళ్ల నుంచి ఈ భూమి సతీశ్ షా పేరు మీద ఉందన్నారు.నేనే రాజు.. నేనే మంత్రి.. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు లేవు అనేలా ప్రవర్తిస్తున్నారని, పొంగులేటి భూకబ్జాలపై వద్దకు గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. త్వరలో మరిన్ని కుంభకోణాలను బయటపెడతామని తెలిపారు. మా రాజ్యం మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని ఎవరి భూములైనా లాక్కుంటాం.. మాట వినకపోతే బెదిరిస్తామనే విధంగా గూండా రాజ్యం నడుస్తోందన్నారు. వట్టినాగుల పల్లి భూమి బాధితులు సతీశ్, పల్లవికి సంపూర్ణంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి వ్యవహారం ఈ ఒక్క భూమితో ఆగలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి మధ్య ఉన్న వ్యాపార అనుబంధాన్ని అడ్డుపెట్టుకుని ఈ దురాగతాలు జరుగుతున్నాయన్నారు. వట్టినాగులపల్లి ఘటనపై పోలీసులు వద్ద ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రపతి పతకం అందుకున్న నిజాయితీ గల పోలీస్ అధికారి హబీబుల్లాను బదిలీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ఉన్న 20 లక్షల ఎకరాల భూమిని కోటి ఎకరాలకు పెంచి, నిషిద్ధ జాబితా పేరుతో ప్రజలను బెదిరిస్తూ 50 శాతం భూమి వాటా డిమాండ్ చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి అన్యాయాలకు గురైన బాధితులు ఎవరైనా ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి వివరాలు ఇవ్వాలని, వారికి పార్టీ పరంగా, న్యాయపరంగా అండగా ఉంటామని తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వట్టివాగులపల్లిలో పర్యటిస్తోంది. భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు సమావేశమయ్యారు. ఈ క్రమంలో బాధితులు.. మంత్రి పొంగులేటి కుమారుడిపై భూ కబ్జా ఆరోపణలు చేశారు. దీంతో, కబ్జాకు గురైన భూములను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. కాగా, రాఘవా కన్‌స్ట్రక్షన్స్ కబ్జాకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా విచారణకు సిద్ధమా

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రకటించారు. సీఎం సోదరుల టీడీఆర్ కుంభకోణం, బావమరిది అమృత్ కుంభకోణంతోపాటు ఇతర అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. తాను చేసిన సవాల్‌పై తోక ముడిచి పారిపోకుండా, చెంచాలతో తిట్టించకుండా సీఎం రేవంత్‌రెడ్డి దమ్ముంటే స్పందించాలన్నారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నడుమ రాష్ట్రంలో భూముల సెటిల్‌మెంట్‌తోపాటు అనేక కుంభకోణాల్లో వాటాలు ఉన్నాయని ఆరోపించారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీ సభా సంఘం ఏర్పాటు చేసే దమ్ము సీఎంకు లేదని విమర్శించారు. మంత్రి పొంగులేటి అక్రమాలు బయటపడటంతో అసెంబ్లీ వేదికగా తనపై బురదచల్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టి సెటిల్‌మెంట్‌కు వచ్చిన వారికి క్లియర్ చేస్తున్నారు. సెటిల్‌మెంట్లకు ముందుకు రాని వారిని బెదిరిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ కుంభకోణాలను త్వరలో ఆధారాలతో సహా బయట పెడతాం. సీఎం, మంత్రి కుంభకోణాలపై విచారణ చేసేంత వరకు బీఆర్ఎస్ వదిలిపెట్టదు'అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. సొంత ప్రయోజనాల కోసం మంత్రి పొంగులేటి తాను ఎన్నడూ ఫోన్ చేయలేదని.. గృహలక్ష్మి పథకం బిల్లుల విడుదల కోసం ఒకట్రెండు సార్లు మంత్రితో ఫోన్లో మాట్లాడినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. 'సీబీసీఐడీ సీఎం రేవంత్‌రెడ్డి జేబు సంస్థ. మైనింగ్ అక్రమాలపై నిష్పాక్షిక విచారణ కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి లేదా మంత్రివర్గం నుంచి ఆయన్ను బర్తరఫ్ చేయాలి. సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి నడుమ ఫెవికాల్ బంధం ఉండటం వల్లే కొడంగల్, నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్ అప్పగించడంతోపాటు మూసీ సుందరీకరణ ప్రాజెక్టు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి ఇస్తున్నారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారం బయటపడటంతో ఆత్మరక్షణలో పడిపోయిన రేవంత్‌రెడ్డి.. దృష్టి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. అసెంబ్లీలో మాకు మైకు ఇవ్వకుండా హౌస్ కమిటీ వేయాలనే మా డిమాండ్‌పై దళితులంటూ రాజకీయం చేస్తున్నాడు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపైనా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడిని ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావిస్తున్నాం.

# జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు

ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఈ హామీని నొక్కి చెప్పారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు.వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని లేఖలో కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ ఉండదని కలలుగంటే రాష్ట్రం వచ్చాక అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపించాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.రాష్ట్రం ఏర్పడ్డాక కొన్ని శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మారారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో మార్పు తేలేకపోయినందుకు మీ సోదరిగా శిరస్సు వంచి క్షమాపణ కోరుతున్నానన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను కూడా ఉన్నానని ఆ పాపంలో తనకు కూడా భాగస్వామ్యం ఉంటుందని అందువల్ల క్షమాపణలు కోరుతున్నానని చెప్పారు. ఇవాళ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో పాల్గొని మాట్లాడిన కవిత.. తమ సమస్యలను బీఆర్ఎస్ పట్టించుకోకపోవడం వల్లే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిక్లేర్ చేసి మరీ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు.కేసీఆర్ పాలనలో ధర్నాచౌక్ ఎత్తివేస్తే మేము వచ్చాక ధర్నా చౌక్ వద్ద అనుమతి ఇస్తామని కాంగ్రెస్ చెబితే ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచిస్తున్నారని అనుకున్నాం. కానీ ధర్నాచౌక్ ఇస్తాం మీ ఇష్టం ఉన్నన్నాళ్లు ధర్నాలు చేసి చావండి మేము మాత్రం స్పందించం అన్నట్లు కాంగ్రెస్ వ్యహరిస్తోందని ధ్వజమెత్తారు. నాడు ధర్నా చౌక్ లేకపోతే ఇప్పుడు ధర్నా చౌక్ ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పోరాటం చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మిలియన్ మార్చ్ తరహాలో హైదరాబాద్ వీధుల్లో మార్చ్ చేసేందుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రణాళిక చేయాలన్నారు. అలా చేస్తే ప్రభుత్వం దిగి వచ్చి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వక తప్పదన్నారు. 9 ఏజెన్సీలకు ఔట్ సోర్సింగ్ లాభాలు వెళ్తోందని ఆరోపించారు.

# ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములపై మోదీ ధ్వజం

ఎవరికీ బి-టీమ్ కాదు" అని తేల్చిచెప్పారు. ఆదివారం కేరళలోని పాలక్కాడ్‌లో ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని తేల్చిచెప్పారు. కేరళ ప్రజల మద్దతు, ఆశీస్సులతో ఎన్డీయే ప్రభుత్వం రాబోతోందని అన్నారు.కేరళకు సేవ చేసే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాగానే 'మోదీ గ్యారంటీ'ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈసారి భిన్నమైన వాతావరణం కనిపిస్తోందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. సమాజంలో వేర్వేరు వర్గాల నుంచి ఎన్డీయేకు ఆదరణ పెరుగుతోందన్నారు. కేరళ యువత, మహిళలు, రైతన్నలు బీజేపీ కూటమిని ఎంతగానో అభిమానిస్తున్నారని వెల్లడించారు.కేరళను ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ విపరీతంగా లూటీ చేశాయని మోదీ మండిపడ్డారు. "రాష్ట్రంలో ఆ రెండు కూటముల మధ్య అవగాహన ఉంది. ఒకరి తర్వాత ఒకరు అధికారంలోకి వచ్చి, జేబులు నింపుకొనేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనివల్ల కేరళ ఆర్థికంగా నష్టపోయింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆ అక్రమాలు బయటకు వస్తాయని బెదిరిపోతున్నాయి. మేం గెలిచాక ఆ కుంభకోణాలపై దర్యాప్తు జరిపిస్తాం" అని ప్రకటించారు.పదేళ్ల ఎల్‌డీఎఫ్ పాలనలో కేరళ రుణ భారం మూడు రెట్లు పెరిగి రూ.5 లక్షల కోట్లు దాటేసిందని మోదీ చెప్పారు. "ఈ సొమ్మంతా ఎక్కడికి వెళ్లిందో చెప్పాలంటూ ప్రజలు నిలదీస్తున్నారు. అది ఎల్‌డీఎఫ్ నేతల జేబుల్లోకే వెళ్లింది. మేం రాగానే ఆ సొమ్మంతా కక్కించి రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తాం. కేరళ ప్రగతి కోసం కేంద్రం భారీగా నిధులిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాల కంటే రాష్ట్రానికి మేమే ఎక్కు నిధులు విడుదల చేశాం" అని చెప్పారు. "మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఆర్థిక సమగ్రత, ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణంపై దృష్టి పెట్టాం.చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి పార్లమెంట్‌లో 'నారీశక్తి వందన్ అధినియమ్ చట్టం' తెచ్చాం. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలేమో అత్యాచారం కేసుల్లో దోషులుగా తేలుతున్నారు" అని మండిపడ్డారు. పశ్చిమాసియా పరిణామాలపై కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మోదీ దుయ్యబట్టారు. దానివల్ల గల్ఫ్ దేశాల్లోని భారతీయుల ప్రాణాలకు ముప్పుందన్నారు. కేరళలోని త్రిసూర్‌లో మోదీ ఆదివారం భారీ రోడ్ షో నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు, కాషాయం రంగు తలపాగా ధరించి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. పాలక్కాడ్ సభలో మోదీ కేరళ సంప్రదాయ డోలు వాద్యం 'చెండా'పై దరువేశారు. దాంతో సభికులు హర్షధ్వానాలు వెలిబుచ్చారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక దాకా జనం రోడ్డుకు ఇరువైపులా నిల్చొని మోదీకి స్వాగతం పలికారు. వేదికపై చెండాను వాయించడానికి ఆయన కర్రలు చేతుల్లోకి తీసుకోగానే ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆయన అర నిమిషం పాటు కొన్ని బీట్లు వాయించి అలరించారు. సభలో ఇద్దరు చిన్నారులు పెయింటింగ్‌లను పట్టు కొని ఉండటం గమనించిన మోదీ, వా టిపై వాళ్లు పేర్లు, చిరునామా రాయాలని వారికి సూచించారు. వారికి తాను ప్రత్యు త్తరం పంపుతానన్నారు. ఆ పెయింటింగులను తీసుకో వాలని తన భద్రతా సిబ్బందికి సూచించారు. సభలో మైక్‌కు సంబంధించిన పరికరం నుంచి పొగలు రావడం కాసేపు కలకలం సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, ఇంధన సంక్షోభాల వంటి క్లిష్ట పరిస్థితులను 140 కోట్ల మంది భారతీయుల సమష్టి సహకారంతో దేశం దీటుగా ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## గిరిజన సమస్యలను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- బడ్జెట్ లో నిధులు కోత,
ఏజెన్సీ మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి
- పిహెచ్ సి సెంటర్ ను 50 పడకలుగా మార్చాలి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



ఏన్కూర్, నేటి శుభోదయ ::: తెలంగాణ గిరిజన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం భూక్యా లక్మా నాయక్ అధ్యక్షత మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రస్తావించారు.జిల్లాలో సుమారు 4 లక్షల మంది గిరిజనులు ఉన్నప్పటికీ, వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఖమ్మంలో ఐటిడిఏ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం, వైరా నియోజకవర్గ కేంద్రాల్లో మంజూరైన గిరిజన భవనాల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద గిరిజన విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రుణాలను విడుదల చేయాలని కోరారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కోసం ఖమ్మంలో ప్రత్యేక ఎంప్లాయిమెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏజెన్సీ మండలాల అభివృద్ధికి బడ్జెట్లో నిధులు తగిన స్థాయిలో కేటాయించ లేదని విమర్శించారు. బడ్జెట్లో ఏజెన్సీ మండల అభివృద్ధి కోసం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఏన్కూర్ ప్రాథమిక వైద్యశాలను యాబై పడకల ఆసుపత్రి( కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా) మార్చి అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ట్రైకార్ కింద పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే విడుదల చేయాలని, వివిధ గ్రామాల్లో గిరిజనులు పేదలు 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసైన్ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనుల సంక్షేమానికి మరింత నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, బానోత్ గోపి కృష్ణ, బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన సంఘం పోరాటాలను మరింత బలోపేతం చేస్తుందని నాయకులు తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చిన గోలి సోడా మరువలేనిది

- గోలీసోడాకు 70 వసంతాలు



ఖమ్మం , ఇల్లందు, నేటి శుభోదయ ::: దశాబ్దాల పాటు ప్రజల దాహార్తిని తీర్చిన గోలిసోడా కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దాదాపు 70 సంవత్సరాల ఉనికి కలిగిన గోలీసోడా ఎప్పటికీ మరువలేనిదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. ఆరు దశాబ్దాల క్రితం ఈ గోలి సోడా ధర కేవలం 5 పైసలు ఉండేదని, సమాజ సేవలో గోలి సోడా గణనీయమైన పాత్రను పోషించిందని ఆనాటి గోలీసోడా విశేషాలను ఆయన " నేటి శుభోదయ " ప్రతినిధికి తెలియజేశారు. అప్పట్లో ప్రతి ఊరిలో సోడా షాపులు ఉండేవి. మండుటెండల్లో రోడ్లపై నడుస్తున్న పాదచారులు సోడా షాపుకు వచ్చి గోలిసోడాను త్రాగి ఊరట చెందేవారు. ఊరిలో ప్రధాన వీధులలో ప్రత్యేక అరలతో కూడిన సోడాబండ్ల ద్వారా కొంతమంది వీటిని విక్రయించేవారు. చల్లదనం కోసం గడ్డి, గోనెసంచి కప్పి అపుడపుడు తడుపుతూ చల్లని సోడా ఆప్యాయంగా అందించేవారు. ఇండ్ల దగ్గరే సోడా తాగాలనుకొనే వారికి ఈ తోపుడుబండ్లు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. ఆ రోజులలో సోడా త్రాగటం అంటే పిల్లలకు, పెద్దలకు ఒక అందమైన అనుభూతి. సోడాను తాగటం కూడా ఒక ప్రత్యేకత కళ గా చెప్పుకోవచ్చు. ఎందుకంటే సోడాసీషాను జాగ్రత్తగా ఒక ప్రక్కకు వంచి త్రాగకపోతే గోలి అడ్డుపడేది. ఈ సోడా తయారీ లో శుభ్రమైన నీరు, ఒక రకమైన గ్యాస్ ఉపయోగించేవారు. అప్పట్లో ఈ గ్యాస్ మొద్దులకు విపరీతమైన డిమాండ్ ఉండేది. అలాగే ఈ సోడా కొట్టటానికి ఒక ప్రత్యేకమైన, రబ్బరు తో కూడిన ' ఓపెనర్' ఉండేది. సోడా అమ్మే వారు ఒక భిన్న పద్ధతిలో దీన్ని కొట్టి ఇచ్చేవారు. అప్పుడు వచ్చే ' కుయ్ ' మనే సౌండ్ ఎంతో శ్రావ్యంగా ఉండేది. అప్పట్లో గోలీసోడా ప్రజలలో ఆత్మీయతను, స్నేహభావాన్ని పెంపొందించింది. అజీర్తి కి ఈ గ్యాస్ సోడా అద్భుతంగా పనిచేసేది. " సోడా సోడా ఆంధ్రా సోడా, రిమ్ జిమ్ సోడా " అంటూ సినీగీతాల్లో కూడా ఈ సోడా తన ప్రాభవాన్ని చూపింది. దశాబ్దాలపాటు సేవలందించి, ఎందరికో జీవనోపాధి కల్పించిన దీని ప్రత్యేకతను చాటి చెప్పడానికి సంవత్సరంలో ఒకరోజు " గోలి సోడా దినోత్సవాన్ని " నిర్వహించాల్సిన అవసరం ఉంది. చరిత్ర పునరావృతం అవుతుందని, గోలీసోడా తిరిగి పునర్వైభవాన్ని పొందుతుందని, ప్రజలు దీన్ని విశేషంగా ఆదరించే రోజులు మళ్లీ వస్తాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు.

## ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం

: పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్, మార్కెట్ యూనియన్లు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర



వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

# మట్టి వాసనలో మానవత్వం

- మేడమ్ మంజుల కవిత్వ గాథ



ఖమ్మం, నేటి శుభోదయ ::: మట్టి వాసనలో మానవత్వం ఆ మేడమ్ కే సొంతం. ఆమె కవిత్వం అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ చేసింది. ఇలా ఆమె జీవితంలో నేర్చుకున్న పాఠాలు ఆమె మాటల్లోనే విందాం.

### - బాల్యం

పల్లె పరిమళంలో పుట్టిన వ్యక్తిత్వం మట్టి వాసనలో మమకారం కలిసిన ఆ పల్లె గాలి, అక్కడే మంజుల పత్తిపాటి అనే ఒక సున్నిత హృదయం రూపుదిద్దుకుంది.ఆలేరు పల్లె గాలిలో, మట్టి పరిమళంలో పెరిగిన ఆ చిన్నారి, పుస్తకాలతో పాటు జీవితాన్ని కూడా చదివింది. రాధ, నర్సింహారావు దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన ఆమెకు, తండ్రి ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదు,అది విలువల బాట. 1974లో ఆలేరు నేలపై పుట్టిన ఆ చిన్నారి, పుస్తకాల మధ్య మాత్రమే కాదు, ప్రకృతి ఒడిలో కూడా పెరిగింది. అల్లారుముద్దుగా పెరిగినా, ఆ పల్లె జీవితం ఆమెకు మానవత్వాన్ని నేర్పింది. టైపింగ్ హయ్యర్, లోయర్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ఆమె పట్టుదలకి నిదర్శనం. తన చిన్ననాటి జ్ఞాపకాలను "పల్లెటూరి జ్ఞాపకాలు"గా పదాల్లో నింపినప్పుడు, ఆమె హృదయం కవిత్వంగా పలికింది.

### - వివాహం



బాధ్యతల బాటలో బలమైన అడుగులు చిన్న వయస్సులోనే వివాహం. జీవితం ఒక్కసారిగా బాల్యాన్ని వెనక్కి నెట్టేసి బాధ్యతల వైపు నడిపింది. బావి నీళ్ళ బరువు కేవలం భుజాలపై కాదు, జీవితంపై పడింది. బిందెలు మోసిన చేతులు, కట్టెల పొయ్యిపై వండిన వేళ్లు,కష్టాల్ని కరిగించి బలంగా మారాయి తర్వాత కలం పట్టి సమాజాన్ని మేల్కొలిపాయి. ప్రతి కష్టం ఆమెను కూల్చలేదు, మరింత గట్టి చేసింది. ఆ కష్టాల్లో ఆమె చిరునవ్వు చచ్చిపోలేదు. అదే ఆమె అంతర్ముఖ బలానికి నిదర్శనం. ఆ తర్వాత ఎం పిడిఓ కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేసి, తరువాత ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తూ, ఒక మహిళగా, ఒక తల్లిగా, ఒక వ్యక్తిగా తన పాత్రలను సమర్థంగా నెరవేర్చింది.

### - రాజకీయ ప్రస్థానం

ప్రజల మధ్య పుట్టిన నాయకత్వం స్వార్థం లేని సేవాభావం, అదే ఆమెకు అసలైన గుర్తింపు. స్వల్ప వేతనంలోనూ అవసరమైన వారికి చేయూతనిచ్చిన ఆ మనసు, రాజకీయాలకు మార్గం చూపింది. అందరిలో కలసి పోయే, అందరి కష్టాల్లో పాలుపంచుకునే తత్వాన్ని గ్రహించిన వారి జీవిత భాగస్వామి మంజుల పత్తిపాటిని తొలిసారిగా రాజకీయ రంగప్రవేశం చేయించారు. మండల కేంద్రంలోని మన్నెవారి తుర్కపల్లి నుండి బిఆర్ ఎస్ పార్టీ తరుపున 2018 లో ఎంపిటిసి గా పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో ఓడినా, ఆమె సంకల్పం మాత్రం ఓడిపోలేదు. బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షురాలిగా, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, ప్రజల సమస్యలను తనవిగా భావించింది. రైతుల కష్టాలపై స్పందిస్తూ, రైతు సమస్యలపై గళమెత్తుతూ మార్కెట్ వ్యవసాయ కమిటీలో సేవలు అందించారు. రైతులకు గోనె సంచులు అందుబాటులో ఉంచుతూ లారీల కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు. రైతులకు సేవ చేస్తూ కరోన సమయంలో నిత్యావసర సరుకులు ప్రజలకు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆమె నాయకత్వం కేవలం పదవి కాదు, బాధ్యతగా మార్చుకొన్నది. సామాజిక సేవ చేస్తూ వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత సాహిత్య రచనల పట్ల ఆమె ఆసక్తి కనపరచారు. అందుకు ఇంకో కారణం ఆమె పడిన కష్టాలు కూడా, రాజకీయ ప్రయాణంలో ఊరు ఊరు తిరుగుతున్నఅప్పుడు ప్రత్యక్షంగా ప్రజల సాధక బాధలు తెలుసుకొని స్పందించి అధికారులకు తెలియచేసి సమస్య పరిష్కారం చేసేది.

### - అక్షరయాత్ర

హృదయం పలికిన కవిత్వం జీవితాన్ని దగ్గరగా చూసిన కళ్లకు, బాధను అనుభవించిన హృదయానికి, కవిత్వం ఒక సహజ స్పందన. మంజుల కలం, కేవలం అక్షరాలు కాదు, అనుభవాల ప్రవాహం. ఆమె జీవితానుభవాలే ఆమె కలానికి మసి అయ్యాయి. మూడు వందలకు పైన కవితలు రాసింది. రైతుల కష్టం, మహిళల వేదన, బాల్యపు జ్ఞాపకాలు, ప్రకృతి పరిరక్షణ, ప్రతి అంశం ఆమె కవితల్లో జీవిస్తుంది.రైతుల కష్టాలు, మహిళల అగచాట్లు,బాలకార్మిక వ్యవస్థ గురించి, పండుగలకు పకృతికి గల సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ గురించి, బాల్య స్మృతులు, ఓటు హక్కు విలువ, కళాకారుల కష్టాలు, స్త్రీ హృదయం, సాంఘిక అంశాలపై, కళాకారులు దేవుని రూపాలు, అమ్మ హృదయం, శ్రీ సీతారామ దివ్య చరితం, చివరి దుప్పటి వంటి వంటి రచనలు ఆమె అంతరంగ గాథలకు ప్రతిబింబాలు. పత్రికలు, ఆన్‌లైన్ వేదికలు, అన్నింటిలో ఆమె కవిత్వం పాఠకుల హృదయాలను తాకుతోంది.

### - ముగింపు

మట్టిలో మొలిచిన మానవత్వం, పద్యంగా వికసించింది మట్టిలో పుట్టి, కష్టాల్లో కరిగి, సేవలో వెలిగిన ఒక జీవితం మంజుల పత్తిపాటి. ఆమె కలం కేవలం రాయదు, మనసులను మేల్కొలుపుతుంది. బాధను పలుకుతుంది. ప్రకృతిని కాపాడమని పిలుస్తుంది. మట్టివాసనలో మొలిచిన ఆ మానవత్వం, ఈరోజు కవిత్వంగా వికసించి, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి కాదు మరి.




## షహీద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవులకు ఘనంగా స్ఫూర్తి నివాళులు

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ) మార్చి31 .:సిరికొండలో మండలకేంద్రంలో మంగళవారం రోజున రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదన్ని గడగడ లాడించిన విరయోధులు షహీద్ సర్దార్ భగత్ సింగ్ - రాజ్ గురు సుఖ్ దేవుల వర్ధంతి వారోత్సవల్లో భాగంగా బుధవారం నాడు సిపిఐ ఎ.ఎల్. మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో 95వ, వర్ధంతి సభను నిర్వహించి క్యాండిల్స్ వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎం.ఎల్. మాస్ లైన్ పి రామకృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులు భారతీయ ప్రజల్ని అనేక చిత్రహింసల పాలు చేసి, ప్రజలను బానిసలుగా చేసుకొని,దేశ సంపదను సర్వం కోల్లగొట్టుక పోతుంటే చూసి సహించలేని కామ్రేడ్స్ సర్దార్ షహీద్ భగత్ సింగ్, రాజు గురు, సుకుదేవులు చలించిపోయి వీరత్వంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా విరోచితమైన పోరటం చేశారన్నారు. చిన్నతనం నుండే భగత్ సింగ్ తన కుటుంబ వారసత్వంగా విప్లవోద్యమలను విప్లవ పోరటన్ని అలవర్చుకున్నారన్నారు. పోరాటాన్ని నిలువెత్తుతున్న నిలుపుకున్న కామ్రేడ్స్ ముగ్గురు సాహోసపేతమైనటువంటి ఉద్యమాలను పోరటలను స్ఫూర్తిగా తీసుకొని ముందు భాగంలో నిలిచి పోరటలు చేశారన్నారు. బ్రిటిష్



పాలకులు పార్లమెంటులో ప్రజలకు వ్యతిరేకంగా అనేక నల్ల చట్టాల రూపొందిస్తున్న క్రమంలో, సమయములో పొగ బాంబులు విసిరి తమ నిరసనను తెలిపిన వీరులు అని కొనియాడరు. చిన్న తనములోనే ఉరికంబమును ముద్దాడి తమ నిండు ప్రాణాలను బలిదాన ఇచ్చినటువంటి ఈరోచితమైన గొప్ప యోధులు అన్నారు. నేటి పాలకులు స్వాతంత్రం వచ్చిన తర్వాత సామ్రాజ్యవాదులకు తొత్తులుగా మారి దేశాన్ని అధోగతిపాలు చేస్తున్నారన్నారు. అమెరిక చేతిలో కీలుబొమ్మగా మారి దేశాన్ని సర్వనాశనం చేస్తున్నరున్నారు. అమెరిక సిగ్గ మాలిన తనం తో మార్కెట్ కోసం యుద్ధలను సృష్టిస్తుందన్నారు. ప్రపంచయుద్ధం అంటే ఇప్పుడు వినాశనం తప్ప మరొకటి కాదన్నరు. యుద్ధల వల్ల సామాన్యమైన జనమే ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు. అమెరిక తన మార్కెట్ విస్తరణ కోసమే యుద్ధ చర్యలు చేపడుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరడలని అమరులైన కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవులకు మనము ఘనమైన నివాళులు అర్పించడమంటే దేశభక్తియుత, దోపిడీ లేని రాజ్యం కోసం పోరడడమేనాన్నరు. కార్యక్రమంకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు ఈ.రమేష్ అధ్యక్షత వహించగా, జిల్లా నాయకులు ఆర్.రమేష్, డివిజన్ నాయకులు వారు దామోదర్ బీ.బాబన్న సీఎం సాయరెడ్డి, బి.కిషోర్ ఎం.అనీష్ మండల నాయకులు ఎస్.కిషోర్, బి.నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం వేదిక ఏప్రియల్ 2 నుంచి జరిగే ప్రజా పాలన సభలు నిర్వహించాలి

- జిల్లాలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు
కేంద్రాలు ప్రజా పాలన సభల్లో ప్రారంభించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ఏప్రియల్ 2 నుంచి నిర్వహించే ప్రజా పాలన సభలు రైతు సమస్యలు పరిష్కార వేదిక నిర్వహించాలని , ప్రజా పాలన సభల్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ, మండల కమిటీ సంయుక్త సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో రైతులు మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక పోవడం మరోవైపు వాతావరణ మార్పులు అకల వర్షాలు హెచ్చరికలు మధ్య తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. రైతులు విక్రయం కు సిద్ధం గా ఉంచిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని లేకపోతే అకల వర్షాలు హెచ్చరికలు నేపధ్యంలో అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు రైతులు విక్రయం చేసే పరిస్థితి నెలకొంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయింపులు తక్కువ చేయడం వల్ల రైతులపై ఎరువులు భారం పెరిగే అవకాశం ఉంది అని అన్నారు, సోమవరం రెవెన్యూ లో నిషేధిత జాబితాలో ఉంచిన సాగు భూములను ఆ జాబితాలో నుంచి తొలిగించాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్, హరి వెంకటేశ్వరరావు కామినేని రవి, వెంపటి రాజా, శీలం వెంకటరెడ్డి, గాలి అరుణ, చింతనిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, ఎస్ కె మజీద్ బి, ఎస్ కె రహినా, యనమద్ది రామకృష్ణ, నర్వనేని సత్యం, దొంతి బోయిన అచ్చారావు, వడ్లమూడి మధు, గుమ్మా మురళి, చిత్తారు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్



గజ్వేల్, 31 మంగళవారం మార్చి 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ బస్టాండ్‌ల ఆధునీకరణ, నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేస్తోందని ఆరోపించారు. పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి, వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రతిపాదికన బస్టాండ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగ్ రావు, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల పోతురాజు పుస్తకానికి జాతీయ స్థాయి పురస్కారం



సత్తుపల్లి , నేటి శుభోదయ ::: నాన్నే నాహీరో కథల పుస్తకాన్ని రాసి బాల సాహిత్యకారునిగా పలువురి ప్రశంసలు పొందిన సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. ఈ సమాచారాన్ని తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ ద్వారా తమకు సమాచారం అందినట్లు గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మంగళవారం పత్రికలకు తెలియచేసారు.ఎం.ఎల్.ఎస్.స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారం-2026 కొరకు ఆ సంస్థ బాల సాహిత్య పుస్తకాలను ఆహ్వానించగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి మొత్తం 95 పుస్తకాలు పరిశీలన నిమిత్తం ఆ సంస్థకు అందాయి. వాటిలో రెండు పుస్తకాలు మాత్రమే రాష్ట్ర స్థాయి బహుమతికి ఎంపిక అయ్యాయి. ప్రముఖ బాల సాహిత్య కారులు వడ్డేపల్లి వెంకటేష్ రాసిన పిల్లల జాబిల్లి కథల పుస్తకం ఒకటి కాగా సత్తుపల్లి విద్యార్థి ఆవుల పోతురాజు రాసిన నాన్నే నాహీరో రెండవ పుస్తకంగా ప్రోత్సాహక బహుమతికి ఎంపిక అయింది. జులై నెలలో హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో పోతురాజు ఈ పురస్కారం అందుకోనున్నారు.సత్తుపల్లి విద్యార్థి పోతురాజు రచనకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం పట్ల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హర్షం వ్యక్తం చేసారు.పోతురాజుకు దక్కిన ఈ బహుమతి సత్తుమండలానికి దక్కిన గౌరంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే.సోందు,తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి అభినందనలు తెలియచేసారు. ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న ఆవుల పోతురాజు మాట్లాడుతూ తనకు ప్రోత్సాహక బహమతి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చదువుతో పాటు రచనా వ్యాసంగాన్ని కూడా కొనసాగిస్తానని తెలిపారు.




## ఎస్సీ కార్పొరేషన్ ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగింపు

: ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు
- ఏప్రిల్ 8 వరకు ఆన్‌లైన్ నమోదు గడువు
- ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద బ్యాంకు లింకేజీతో ఆర్థిక మద్దతు, బ్యాంకు లింకేజీ లేని పథకాలను కల్పించేందుకు ఫేజ్-1, ఫేజ్-2లకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు గడువును ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 8 లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని, నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీఓ, మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని, గడువు లోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్ ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా సేవలో పాల్గొన్నాలి : మేయర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: పదవి విరమణ పొందిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజా సేవలో పాల్గొన్నాలి అని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. గోల్లగూడెం హైస్కూల్‌లో మంగళవారం ఉద్యోగ విరమణ పొందుతున్న పీజీహెచ్ఎం అల్లు గ్రేస్ ప్రేమిల ని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ఘనంగా శాలువాతో సన్మానించి, సత్కరించారు. ఆమె సేవలను ప్రశంసిస్తూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అల్లు గ్రేస్ ప్రేమిల విద్యా రంగంలో ఎంతో నిబద్ధతతో పనిచేసి అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వలరాజు, ఎంఈఓ, ఆర్కే, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని, గ్రేస్ ప్రేమిల కి శుభాకాంక్షలు తెలిపారు.

# మండలకేంద్రంలో ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ తప్పనిసరి

ఎస్సై జె.రామకృష్ణ

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ) మార్చి 31.:సిరికొండ మండలకేంద్రంలో మంగళవారం ఎస్ఐ జె రామకృష్ణ ఆధ్వర్యంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనిఫామ్ ధరించడం ద్వార డ్రైవర్లకు గుర్తింపు పెరగడంతో పాటు ప్రయాణికులకు భద్రత, నమ్మకం కలుగుతుందని అధికారులు తెలిపారు. నియమాలను పాటించి సేవలను మెరుగుపరచాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని ఆటో డ్రైవర్లకు సిరికొండ పోలీస్ శాఖ అధికారులు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో ధాన్యం నష్టం రైతుల ఆవేదన

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ)మార్చి 31.:సిరికొండ, ధర్పల్లి మండల పరిసర ప్రాంతాలలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం పట్ల ఈదురు గాలులతో వరి ధాన్యం తడిసి ముద్దయింది అని కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఆలస్యం కావడంతో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు సేకరించి తమను ఆదుకోవాలని అన్నదాతలు ప్రభుత్వానికి కోరడం జరిగింది.

# ఆస్తి పన్ను రికవరీ లో మొదటి స్థానంలో 44 వ డివిజన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో ఇటీవల ఆస్తి పన్ను రికవరీ లో మొదటి స్థానంలో నిలిచింది. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య , నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్వర్యం లో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఆధ్వర్యంలో పూర్తి ఆస్తి పన్నులు కట్టడం జరిగింది. ఇంటి పన్ను కు చెందిన ఎమౌంట్ కి సంబంధించిన రశీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాస్ రెడ్డి, 44వ డివిజన్ వార్డు అధికారి ఇమ్రాన్ పాల్గొనారు.

# గ్రామ సభలపై ప్రత్యేక అధికారి సమావేశం ఏర్పాటు

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ) మార్చి 31.: సిరికొండ మండలకేంద్రంలో గల మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం స్పెషల్ ఆఫీసర్ నాగోరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల ఏర్పాట్లపై చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డుల వంటి అంశాలపై సభలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవీందర్ రావు, ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో గస్తీ దళాల ఏర్పాటు

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం



(నేటిశుభోదయ)మార్చి 31.:ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో వరుస దొంగతనాల నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తమైనారు. ఇటీవల 10 ఇండ్లలో దొంగతనాలు జరగడంతో రక్షణ కోసం గస్తీ దళాలను ఏర్పాటు చేశారు. 20 మందితో 5 గ్రూపులుగా ఏర్పడి రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున నాలుగు గంటల వరకు పహారా కాస్తారని గ్రామ సర్పంచ్ రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణ తెలిపారు. రాత్రి వేళల్లో వచ్చే వారు తప్పనిసరిగా గ్రామస్తుల వివరాలు తెలపాలని వారు సూచించారు.

# జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలపై నిర్లక్ష్యం సహించబోము..**

: జిల్లా కలెక్టర్ అంకిత్.:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31,( నేటి శుభోదయ ),జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం & జూనియర్ కళాశాల, అలాగే పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తీసుకుంటున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడం పై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు.విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం పై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం



వినియోగించాలని సూచిస్తూ, ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏఎన్ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు.అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు.భోజనశాల, కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్‌ను పరిశీలించి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫార్ములు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, అవి వినియోగంలో లేకపోతే ఎందుకు ఉంచారో ప్రశ్నించారు. కేవలం అలంకారంగా ఉంచడానికేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, “విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలి. పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు, పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను అలాగే ఉంచడం సరైంది కాదు. ఇవి అలంకారానికి కాదుడ వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి లేదా తొలగించాలి. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలి. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి” అని స్పష్టం చేశారు. ఇతనికిలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## హాట్‌స్పాట్లను సందర్శించిన కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా వి.ఎం.బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను ఎన్‌హెచ్ఏఐ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సైట్ ఇంజనీర్లు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సిఐ తో కలిసి కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. రింగ్ సెంటర్‌లో వేసిన రంబుల్ స్ట్రిప్స్‌ను పరిశీలించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వైపు వెళ్లే వాహనాల వేగాన్ని నియత్రించడానికి సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించారు. అనంతరం “అరైవ్ అలైవ్ క్యాంపెయిన్“ 3వ దశలో భాగంగా హెల్మెట్ వాడకం, రహదారి భద్రతా నిబంధనలను పాటించడంపై వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్‌లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆటో యూనియన్ సభ్యులు, దుకాణదారులు, ఇతర భాగస్వాములతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన‘అరైవ్ అలైవ్‘ భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి




రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా కల్లూరు డివిజన్ లో వివిధ పోలీస్ స్టేషన్లు ఇతర శాఖలతో కలిసి ‘అరైవ్ అలైవ్‘ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెద్దింటి నవీన్ కుమార్ నియామకం నివాసంలో శుభాకాంక్షల వెల్లువ



నేటి శుభోదయ వికారాబాద్ 31 మార్చి:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన పెద్దింటి నవీన్ కుమార్ నివాసంలో అభినందన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయి బాధ్యతలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, దన్నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు నవీన్ కుమార్ భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్రివేణి లో మహావీర్ జయంతి వేడుక



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో మహావీర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వారి మహావీరుడు చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ జైన మతం యొక్క 24వ తీర్థంకరుడు అయిన మహావీర్ అహింసా మార్గాన్ని పాటించమని ప్రబోధించిన జైనమత ప్రచారకుడు అని అతను సిద్ధాంతాలు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహావీరుడు క్షత్రియ కుటుంబంలో జన్మించి 36వ యేట సన్యాసాన్ని స్వీకరించి జైన మతం పట్ల ఆకర్షతులై అహింసా సిద్ధాంతాన్ని పాటించమని ప్రబోధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సమయంలో దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలి

**- పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)**



ఖమ్మం, నేటి శుభోదయ ::: 2024 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా లో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) మాట్లాడారు. ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులు అందక తీవ్ర మానసిక వేదకు, అనారోగ్యానికి గురవుతూ ఇప్పటికే అనేక మంది చనిపోయారని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వైవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోర్టుకు వెళ్లిన పెన్షనర్స్ కు ఏప్రిల్ 9 లోగా చెల్లించాలని గౌరవ న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టుకు వెళ్ళని 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా వెంటనే రావలసిన బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ విరమణ పొంది రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ జిపిఎఫ్ తప్ప, గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ , జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు, జిఎస్ నారాయణ, బి కోటేశ్వరరావు, వి జగన్ మోహన్ రావు, నల్లమోతు ఉపేందర్, వైరా మండల పిఆర్టియు అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు..

# అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

**- ఎలాంటి త్యాగాలాకైనా సిద్ధం**

**- రాష్ట్ర అధ్యక్షులు మారం, ప్రధాన కార్యదర్శి ముజీబ్**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్ధమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపైన నమ్మకముంచి మమ్ముల్ని రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్రసంఘం కార్యవర్గానికి కృత్జతలు తెలిపారు.

## - కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై పదవీ భాద్యతలు స్వీకరించిన జె ఏ సి చైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, లను శాలువాలు, పూల, మాలాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ మద్దతు తెలుపు తున్నారని పేర్కొన్నారు, అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## -- కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి గా జయపాల్

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ప్రచార కార్యదర్శి పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిగించినందుకు అధ్యక్షులు



మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## త్రివేణి లో డాక్టర్ ఆనంది గోపాల్ జోషి జయంతి వేడుక




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో ఆనంది గోపాల్ జోషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి జోషీ చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని తొలి మహిళ డాక్టర్ ఆనంది గోపాల్ జోషి అనీ, ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుపుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలలో డాక్టర్ వృత్తిని పూర్తిచేసిన తొలి మహిళగా ఆనంది జోషిని అభివర్ణిస్తూ ఆమె ఆ వృత్తిని పూర్తి చేయడంలో భర్త పాత్ర మరువలేనిదని అనేక అవమానాలను ఎదుర్కొంటూ 1883 లోనే వైద్య వృత్తిని స్వీకరించి పట్టభద్రురాలయంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మణికొండ ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాలలోనీ బఫర్ జోన్ స్థలాలు కాస్త బిల్డర్ల ఆక్రమణలకు గురి



రాజేంద్రనగర్,మార్చి31(నేటి శుభోదయ):భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు తలపెట్టిన ప్రజలతో ప్రజలకోసం కార్యక్రమములో భాగముగా ప్రజాభి ప్రాయ సేకరణ నిమిత్తం ల్యాంకో హిల్స్ దగ్గరలో గల ఎల్లమ్మ చెరువు పరిశీలనార్థం వెళ్ళడం జరిగినది.అసలుకు ప్రకృతి సిద్ధమైన గురుత్వాకర్షణ శక్తితో,జల ప్రవాహం గొలుసు కట్టు విధానంగా దుర్గం చెరువు,మల్కం చెరువు,ఖాజాగూడా చెరువు,ఎల్లమ్మ చెరువు,బుల్కాపూర్ నాలా,పందెం వాగు, ఇబ్రాహీం బాగ్ ల గుండా మూసినది లోకి చేరేవి.మణికొండ సర్వే నంబర్ 215లో 22 ఎకరాల 26 గుంటలుగా ఉన్న మణికొండ ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాలలోనీ బఫర్ జోన్ స్థలాలు కాస్త బిల్డర్ల ఆక్రమణలకు గురయి కుంచించుకు పోయినవని,7 వ్యవసాయ భావులు మొత్తంగా కను మరుగైనవని స్థానికులు వాపోయారు.ప్రస్తుతము ఎల్లమ్మ చెరువు కాస్తా డ్రైనేజీ మురుగు నీటితొ నిండి వున్నదని,చెరువు పారుదల అలుగు ఏమో మురుగు నీటి పారుదల పైపుగా మారడం జరిగినదని స్థానికులు తెలిపారు.సహజ సిద్ధమైన




మణికొండ ఎల్లమ్మ చెరువు విషయమై హైడ్రా అధికారులు స్పందించి సర్వే చేసి హద్దు బందులు నిర్ణయించి సంబంధిత ప్రభుత్వ స్థలాలను కాపాడుతూ ప్రజల కోరిక మేరకు సుందరీకరణ చేసిన ఎడల ఒక ఆకర్షణీయమైన స్థలముగా పేరు ప్రఖ్యాతలు పొందుతుందని కావున ఆ దిశగా ముందుకు సాగాలని స్థానికులు రామ్ రెడ్డి,రాఘవ రెడ్డి,డీ.లక్ష్మణలతో తది తరులు విన్నవించుకోవడం జరిగినది.స్థానికుల కోరిక చెల్లుబాటు కానిచో మిగిలిన చెరువు ఏక మొత్తంగా అన్యాక్రాంత మౌతుందని హెచ్చరిస్తూ వెంటనే సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం కదలి సుందరీకరణ పనులు చేపట్టాలని బి.ఆర్.ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్,భాను చందర్,మహమ్మద్ ఆరిఫ్,విజయ లక్ష్మీ,సుమనళిని,రాజేంద్ర ప్రసాద్,చెరుకూరి బాలాజీ,చంద్రశేఖర్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

## అవ్వరి మహేష్ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణీ

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**

**-వెల్జాల్ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్**




నేటిశుభోదయ:తలకొండపల్లి (మార్చి:31)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ అవ్వరి మహేష్ వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు, మాజీగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,వార్డు సభ్యులు గోదా శ్రీరామ్,సుభాన్,అయిల్ సాయి కుమార్, శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,ఆరిఫ్,చింతకాయల రాము,ఆయిల్ రాఘవేందర్ గౌడ్,శ్రీను,చంద్ర శేఖర్,మహేష్,పవన్,మణికంఠ,రవి గౌడ్,షఫీ,నరేష్,సాయి,గ్రామస్తులు, మహిళాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ కోటగట్టు రామచంద్ర స్వామి రథోత్సవం

**ఆలయ కమిటీ చైర్మన్ రైతు వెంకట్ రెడ్డి**

**గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్**

**ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చ్ 31:యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో వెలసిన శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకటరెడ్డి మాట్లాడుతూ, శ్రీకోటగట్టు సీతారామచంద్రస్వామి జాతర మహోత్సవాన్ని ముందు భవిష్యత్తులో మన చింతపట్లలోఅన్ని సౌకర్యాలతో భక్తి శ్రద్ధలతో జరుపుతామని వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి అశేష భక్త జనానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జాతర మహోత్సవానికి సహకరించిన గ్రామస్తుల ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతూ, సీతారామచంద్రస్వామి రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన ప్రసాదం ఇచ్చిన మహనీయులు కాయితి యాదమ్మ మోహన్ రెడ్డి దంపతులు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందించే భక్తులకు ఏ లోటు లేకుండా చూసుకున్నారు అని అన్నారు. గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, మన గ్రామంలో జరిగే జాతరకు భవిష్యత్తులో భక్తులు అందరు కూడా తరలివచ్చే విధంగా మన సీత రామచంద్రస్వామి రథోత్సవాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపించడానికి జాతర అభివృద్ధికి పెద్ద ఎత్తున భక్తజనం పెరిగారని ఇంకా మన దేవుడి జాతరకు ఎలాంటి



లోటు లేకుండా చూసుకుంటామని అన్నారు. అదేవిధంగా ఉపసర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి మాటల్లో గతం కంటే జాతర ఇప్పుడు కొంత మెరుగైందని ఇంకా మన గ్రామంలో శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి జాతర మహోత్సవాలను ఘనంగా జరిపే విధంగా చూస్తామని యువకులు స్వామివారి రథాన్ని లాగుతూ కేరింతలు కొడుతూ శ్రీరామ నామస్మరణతో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామస్వరనతో కన్నుల విందుగా అటు ఇటు రథాన్ని లాగుతూ ఉత్సవాల్ని ఎంతో అనుభూతిగా వీక్షించారుఅన్నారు.రథోత్సవ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామంలో ఉన్నటువంటి యువజన సంఘాలు, యువకులు,మహిళ భక్తజనం, ఆలయ కమిటీ సభ్యులు,తదితర గ్రామాల నుంచి వచ్చినటువంటి వివిధ భక్తజనం పాల్గొని రథోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

## ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులుగా భాస్కర్, ధనేశ్వర్ ఎన్నిక

**పిఎన్ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి వినోద్ కుమార్**

**జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 31:ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా మహాసభలు 2026 ఏప్రిల్ 4,5 తేదీలలో జరగనున్నాయి జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, పోల్కంపల్లి గ్రామంలో పిఎన్ఎమ్ మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ప్రజా సమస్యల పైన ప్రజలను చైతన్య పరుస్తూ కళా ప్రదర్శనలు నిర్వహిస్తుందన్నారు. కళ కళ కోసం కాదు కల ప్రజల కోసమని నినాదంతో పనిచేస్తుందని గుర్తు చేశారు. కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. అనేక పోరాటాలు జయప్రదం కోసం కళాకారులు కీలక పాత్ర పోషించారు. గ్రామీణ కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కళాకారులను ఆదుకోవాలన్నారు. కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2026 ఏప్రిల్ 4,5 తేదీల్లో ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో జరిగే ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలకు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.అనంతరంప్రజానాట్యమండలి ఇబ్రహీంపట్నం మండల కమిటీ 13 మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులుగా డి.భాస్కర్, పి.దనేశ్వర్, ఉపాధ్యక్షులు అంజయ్య, సహాయ కార్యదర్శిగా పాండు, సలహాదారులుగా యాదగిరి, కమిటీ సభ్యులు సుధాకర్, పి.భాస్కర్, శివకృష్ణ, వెంకటేష్, చరణ్, ధనంజీ, రాంచరణ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనుపాటి గణేష్ పాల్గొనడం జరిగింది.

## వికారాబాద్ పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ సమావేశం 31 మార్చి 2026




నేటి శుభోదయ వికారాబాద్ 31 మార్చి:వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గడ్డం అనన్య ఆధ్వర్యంలో వార్షిక బడ్జెట్ సమావేశం జరిగింది. తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఎక్స్ అఫిషియోగా పాల్గొని కొత్త పాలక వర్గాన్ని అభినందించారు. బడ్జెట్‌పై త్వరలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.వికారాబాద్‌ను కొడంగల్‌కు దీటుగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిధులు సమీకరిస్తామని, విలీన గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్లు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, జంక్షన్ల అభివృద్ధి చేపడతామని చెప్పారు. శివసాగర్ చెరువును హైదరాబాద్ ఎన్టీఆర్ పార్క్ తరహాలో అభివృద్ధి చేయడం, పాలమూరురంగారెడ్డి పథకం ద్వారా త్రాగునీరుసాగునీటి సమస్యల పరిష్కారం



లక్ష్యమని తెలిపారు. టి యు ఎఫ్ ఐ డి సి నుంచి ₹60 కోట్లు, హెచ్ ఎం డి ఎ నుంచి ₹270 కోట్లు మంజూరు కానున్నాయని, అనంతగిరి మెగా ప్రాజెక్ట్ ద్వారా 3,000 ఉద్యోగాలు, నారాయణపూర్ టెక్స్టైల్ పార్క్ పునరుద్ధరణతో మహిళలకు ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ భేదాలు పక్కనబెట్టి సమిష్టిగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.చైర్‌పర్సన్ గడ్డం అనన్య వార్డు సమస్యలను నమోదు చేసి ప్రతి వార్డులో పర్యటించి ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు.


## ఘనంగా ప్రజ్ఞాపూర్ గ్రామ దేవతల వార్షికోత్సవం

**భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ వేడుకలు**



గజ్వేల్ - ప్రేజ్ఞాపూర్ 31 మంగళవారం మార్చి 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : గజ్వేల్ - ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ పొలిమేరల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయంలో అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు, విశేష అలంకరణలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను సిద్ధం చేసి, బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు సమర్పించారు. లోక కళ్యాణార్థం, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ అర్చకులు ఆలయ ప్రాంగణంలో హోమాలు, శాంతి పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఏటా ఈ ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాకని బిక్షపతి, వైస్ చైర్మన్ శివ్వని ఎల్లం, జనరల్ సెక్రటరీ సైదామొల్ల నాగరాజు, జాయింట్ సెక్రటరీ డాకని దత్తయ్య, క్యాషియర్ గుండ్ర నర్సింలు, ఆలయ కమిటీ సభ్యులు గుండ్ర నర్సయ్య, సాయిరాములు, సైదామొల్ల మల్లేశం, ఈదోళ్ల యాదగిరి, సల్ల శ్రీనివాస్, గజ్వేల్ సాయిలు, గుండ్ర నర్సింగరావు, సైదామొల్ల లింగం, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆహ్వానించిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ నెల 5వ తారీఖున ఆదివారం రోజు ఉదయం 10:30 కు ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధుల, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవారం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆహ్వానించారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులను అభినందిస్తూ, యాదవ కురుమల కోసం చేసే ఎలాంటి మంచి కార్యక్రమానికైనా, ఎప్పుడు పిలిచినా వస్తానని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపినట్లుగా మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక గూడెం



సర్పంచ్ బుర్ర కృష్ణ, బాలిన శ్రీశైలం చిలకల వెంకటేశ్వర్లు, రాజు యాదవ్,ఊరు బెండి వెంకటేష్ యాదవ్, కన్నెబోయిన సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి, వారి విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏప్రిల్ 3న శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ 3న ఉదయం 10 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉద్యోగ విరమణతో ఆనందం

**- ఎస్టిపిఏటి శుభాకాంక్షలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: అంకిత భావంతో, బోధనను భాధ్యతగా దశాబ్దాల పాటు విద్యాసేవ చేసి సోమవారం ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం శుభాకాంక్షలు తెలిపింది.సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యం ఏసుపాదం, చింతకాని ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామరావు, వెలుగుమట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏజి ప్రమీల ఉద్యోగ విరమణ కార్యక్రమాలు ఆయా పాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం లో వేడుకగా జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్టిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, జిల్లా కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణ, కనపర్తి నాగప్రసాద్, సీనియర్ కార్యకర్త చీదిరాల వెంకటేశ్వరరావు లు ఆయా పాఠశాలల్లో జరిగిన ఉద్యోగ విరమణ సన్మానోత్సవాలలో పాల్గొని డైరి బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు.సిరిపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ రావు, చింతకాని పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బివి శర్మ , వెలుగుమట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు యం ఉదయలక్ష్మి అధ్యక్షతన ఉద్యోగ విరమణ సన్మానోత్సవాలు ఘనంగా జరిగాయి.నూతన పెన్షనర్లకు కావలసిన సేవలు తాము అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్టిపిఏటి)జిల్లా అద్యక్షులు పరిశ పుల్లయ్య తన ప్రసంగంలో హామీ ఇచ్చారు.

## కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31,( నేటి శుభోదయ),కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా వీడ్కోలు

**- జీవశాస్త్ర ఉపాధ్యాయుని ఉద్యోగ విరమణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉత్సాహభరితంగా ఉపాధ్యాయులు విద్యార్థులచే ఆహ్వానం. గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్య బోధన అందించి అనేకులని ప్రయోజకులను చేసిన బయ్యవరపు అమ్మాజీ జీవశాస్త్ర ఉపాధ్యాయుని మార్చి 31, 2026న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు నుండి పదవి విరమణ చేశారని దీనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి, డి సి బి సెక్రెటరీ నారాయణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేశ్వరరావు , నాగమల్లేశ్వరరావు, వైవి, విజయ్ లు హాజరు కాగా విద్యార్థులు ఉపాధ్యాయులచే కొలహాలంగా ఉత్సాహభరితంగా కార్యక్రమం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. బయ్యవరపు అమ్మాజీ అతిధులను విద్యార్థిని విద్యార్థులు ఫ్లాగ్ మార్చ్, కోలాటం స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ స్వాగతం డాన్స్ లీడర్ పిడి బి కృష్ణయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికారని వచ్చిన వారందరూ ఇంత గొప్పగా ఆహ్వానం పలకడం మరెక్కడ చూడలేదని వారు కొనియాడారు. అమ్మాజీ ఉదార స్వభావి



అనేకులకు చేయూతనిచ్చి ప్రోత్సహించే టటువంటి సాదాసీదా, ఆడంబరం లేకుండా వారు నిలిచి ఉన్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సాంబమూర్తి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద, సుధాకర్, హేమలత, స్వర్ణలత, దైవమనెమ్మ, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సహదేవ్, రాజకుమారి ,జానమ్మ అరుణ ,బాలమణి, మాజీ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణారావు, వీరభద్రరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, బంధుమిత్రులు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## నాట్యామయూరి ఏలూరి మీనా కి లయన్స్ జాతీయ ఉగాది పురస్కారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నాట్యామయూరి ఏలూరి మీనా కి లయన్స్ జాతీయ ఉగాది పురస్కారం లభించింది. సికింద్రాబాద్ లయన్స్ భవనంలో పురస్కారాల సభ జరిగింది. ముఖ్య అతిథులు డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డి, డాక్టర్ శశికాంత్ రెడ్డి, సూర్యనారాయణ, యాదయ్య గౌడ్ చేతులమీదుగా మీనా కు పురస్కారాన్ని అందజేశారు. మీనాకు లయన్స్ జాతీయ ఉగాది పురస్కారం లభించడం పట్ల నృత్య కళాకారులు అభినందించారు.

# సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా జాల నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నిక

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వెల్లడి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) ఖమ్మం జిల్లా సమితి నూతన సభ్యునిగా ఖమ్మం టూ టౌన్ జిల్లా నాయకత్వ బాధ్యతలో ఉన్న జాల నరసింహారావుని మార్చి 29 న గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాలా నరసింహారావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా సమితి సభ్యులుగా గుర్తించి ఎన్నిక చేసినందుకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావుకి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం ఎన్ఎస్పీ క్యాంపు నుండి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించి గత 20 ఏళ్ల నుండి ఆ ప్రాంత సమస్యలపై సుదీర్ఘ పోరాటం నిర్వహిస్తున్న తనను పార్టీ గుర్తించి జిల్లా సమితికి ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలను నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లా సమితికి ఎన్నికైన తనకు శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ శ్రేణులకు ఉద్యమ సహచర్లకు శ్రేయోభిలాషులకు ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బియంఎస్ జిల్లా కన్వీనర్ గా యార్లగడ్డ రాఘవ



బోనకల్ :: రాథోడ్ :: భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఎస్ ) రాష్ట్ర వర్కింగ్ కమిటీ మీటింగ్ హైదరాబాద్ లోనీ భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఎస్) రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం లో బి ఎమ్ ఎస్ అల్ ఇండియా ప్రెసిడెంట్ సుంకరి మల్లేశం పాల్గొని ఖమ్మం జిల్లా కన్వీనర్ గా బోనకల్ మండల కేంద్రానికి చెందిన యార్లగడ్డ రాఘవ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ ....దేశంలోనే అతిపెద్ద జాతీయవాద కార్మిక సంఘం బి ఎమ్ ఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషకరమని జిల్లాలోని కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటం చేస్తూ ఖమ్మం జిల్లాలో బిఎమ్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఈ నియామకాని సహకరించిన క్షేత్ర సంఘటన మంత్రి రాధాకృష్ణ కి, స్టేట్ ప్రెసిడెంట్ కలాల్ శ్రీనివాస్ కి స్టేట్ జనరల్ సెక్రటరీ రామిరెడ్డి కి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్ కి ధన్యవాదాలు తెలిపారు. రాఘవ నియామకం పట్ల ఖమ్మం జిల్లా బి ఎం ఎస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు

## బాల్య క్యాన్సర్లు, షుగర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**- విద్యార్థులకు కరపత్రాల పంపిణీ**



వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు విద్యార్థిని, విద్యార్థులకు డయాబెటిక్ అవేర్నెస్, చైల్డుడ్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, మనిషికి ఎన్ని సిరి సంపదలు ఉన్నా ఆరోగ్య లేకపోతే జీవితం ఎందుకు పనికిరాదని మన జీవన మనుగడలో ఆరోగ్య సూత్రాలు ఎంతో ప్రధానమైనవి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా బాల్యంలో వచ్చే క్యాన్సర్లు అరుదుగా కనిపిస్తాయని కానీ, తొలి దశలోనే గుర్తిస్తే చాలా వరకు పూర్తిగా నయం చేయవచ్చని అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన చాలా ముఖ్యమందని వారు వివరించారు.జీవన విధానంలో శారీరక వ్యాయామం ఆరోగ్యకరమైన ఆహారం ప్రధానమైందని వారి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యక్రమాన్ని తీసుకోవడం మంచి పరిణామం అని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం అవగాహన పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మాధవరావు ఆధ్వర్యంలో పంపిణీ చేయగా గుట్ట బడి ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మొగిలి కృష్ణ, వి.వి.ఆర్, అనితా దేవి, జి సీతారామరావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అంశాలపై అవగాహన పొందగా క్లబ్బు అధ్యక్షులు వై. బుచ్చి రామారావు, చెరుకూరి శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## 20 వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకు పోవడంతో అధికారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించే ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా ఎత్తుగా హై లెవల్ లో తీగలు ఉండే విధంగా ఎత్తైన పోల్చును నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మంగళవారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడాన్ని వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాం బాబు పర్యవేక్షించారు . ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి శ్యాంబాబు మాట్లాడుతూ 20 వార్డులో ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి మేము తెలియపరచగానే అమలుపరుస్తున్న స్పందిస్తున్న స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఐ కేర్ హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, లైన్ ఇన్స్పెక్టర్ బెనర్జీ ,బిక్య తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణతో ఆనందం, ఆందోళన

**ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అంకిత భావంతో, బోధనను భాధ్యతగా దశాబ్దాల పాటు విద్యాసేవ చేసి సోమవారం ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులుఆనందంతో పాటు పెన్షన్ బకాయిలు ఎప్పుడు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు.సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యంఏసుపాదం, చింతకాని ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామరావు, వెలుగుమట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏజి ప్రమీల ఉద్యోగ విరమణ కార్యక్రమాలు ఆయా పాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం లో వేడుకగా జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జీపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, జిల్లా కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణ, కనపర్తి నాగప్రసాద్, సీనియర్ కార్యకర్త చీదిరాల వెంకటేశ్వరరావు లు ఆయా పాఠశాలల్లో జరిగిన ఉద్యోగ విరమణ సన్మానోత్సవాలలో పాల్గొని డైరి బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు.సిరిపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ రావు, చింతకాని పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బివిశర్మ , వెలుగుమట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు యం ఉదయలక్ష్మి అధ్యక్షతన ఉద్యోగ విరమణ సన్మానోత్సవాలు ఘనంగా జరిగాయి.నూతన పెన్షనర్లకు కావలసిన సేవలు తాము అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జీపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తన ప్రసంగంలో హామీ ఇచ్చారు.



# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31,( నేటి శుభోదయ),యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు , పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం భారతదేశంలోనే విప్లవాత్మకం విజయం రేవంత్ రెడ్డి సర్కారు సొంతం

**రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



రాజేంద్రనగర్,మార్చి31(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం భారతదేశంలోనే విప్లవాత్మక విజయం సాధించిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.మంగళవారం శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9,2023న ప్రారంభించిన మహాలక్ష్మి పథకం మార్చి 30,తో 10,000 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని విజయవంతంగా అధిగమించిన దానికి ఆర్టిసి ఉద్యోగులతో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరంప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి,వారిని అభినందించారు.మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నందుకు ఆర్టీసీ అధికారులు,మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.డిసెంబర్ 9,2023 నుండి నేటి వరకు కోట్ల మంది మహిళలు సురక్షితంగా,ఉచితంగా ప్రయాణించడం గర్వకారణం అని తెలిపారు.అనంతరం శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ విజయోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.మహిళా శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్టీసీ డిఎం,ప్రజాప్రతినిధులు శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడిగంటి చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్ అజయ్,మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి,పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,పగడాల శ్రీనివాస్ గౌడ్,శంషాబాద్ మండలం సొసైటీ వైస్ చైర్మన్ జ్ఞానేశ్వర్,విట్టల్ నాథ్ గౌడ్,పాలమాకుల సర్పంచ్ కోటేష్ గౌడ్,అంజద్,కర్ణాకర్ రెడ్డి,జ్ఞానేశ్వర్ యాదవ్,జంగయ్య,బంటి,దర్శన్,నందు,సంతోష్ గౌడ్,పెద్ద సంఖ్యలో మహిళా,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఎస్.ఎస్.డి సి తో కళాశాల ఒప్పందం



ఖమ్మం, నేటి శుభోదయ ::కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఎల్.ఎస్.ఎస్.డి.సి) హైదరాబాద్ కేంద్ర సంస్థతో ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొదటగా ఖమ్మం కళాశాల తో అవగాహన కి రావడం శుభపరిణామం గా పేర్కొన్నారు. ముఖ్యంగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ , బయోటెక్నాలజీ విద్యార్థులు కు మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు శశిధర్,సంపత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ బి.వీరన్న, మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ అనితకుమారి,బాటనీ విభాగాధిపతి డాక్టర్ గరటయ్యగుప్త, అధ్యాపకులు డాక్టర్ ఓంకార్, డాక్టర్ మౌలానాకరీం,టీఎస్కెసి మెంటార్ యాలాద్రి పాల్గొన్నారు .

## తూము ఎత్తడంతో కాలనీలోకి నీళ్లు

**- చేపలు పట్టేందుకు చేసిన ప్రయత్నంతో నీటి వృధా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీలోని ఎదులాపురంలో గల ఈదుల చెరువు నుంచి తూము ఎత్తడంతో కట్ట కింద ఉన్న కాలనీ వైపు మంగళవారం నీరు పోటెత్తింది. చేపలు పట్టేందుకు కొందరు తూము ఎత్తినట్టుగా స్థానికులు ఆరోపిస్తున్నారు.నీరు ఉధృతంగా ప్రవహించడంతో కాలనీలోని బజార్లు జలమయం అయ్యాయి. దీంతో స్థానికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నీటి వృధాతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగడంతో కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయమై సిపిఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేపల కోసం ప్రజల తాగునీటి అవసరాలతో చెలగాటం ఆడొద్దని ఆయన హెచ్చరించారు.



## ఐదుగురు మావోయిస్టుల లొంగుబాటు




ఖమ్మం, హైదరాబాద్ , నేటి శుభోదయ ::: నక్సలైట్ల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు చివరి రోజున దంతేవాడలో ఐదుగురు నక్సలైట్లు లొంగిపోయారు. లక్షల రూపాయల రివార్డు ఉన్న ఈ ఐదుగురు నక్సలైట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పి., సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డీఐజీ రాకేష్, దంతేవాడ కలెక్టర్ దేవేశ్ కుమార్ ధ్రువ్‌ల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లలో భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ సభ్యుడు సోమెన్ కడ్తి ప్రముఖంగా ఉన్నారు. ఈ నక్సలైట్ నాయకుడు బీజాపూర్ జిల్లాలోని మిర్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లి నివాసి. సదరు నాయకుడిపై రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల రివార్డును ప్రకటించింది. ఈ వరుసలో భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ పార్టీ సభ్యురాలు లఖ్మా పోయం కూడా ఉన్నారు. ఈ నక్సలైట్ బీజాపూర్‌కు చెందినవారు.ఈ నక్సలైట్ బీజాపూర్ జిల్లాలోని మిర్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెచపాల్ నివాసి. ఈ నాయకుడిపై రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 లక్ష రివార్డును ప్రకటించింది. భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ పార్టీ సభ్యురాలు సరితా పోడియం కూడా లొంగిపోయి ప్రధాన స్రవంతిలోకి వచ్చారు. ఈ నాయకురాలు బీజాపూర్ జిల్లాలోని జాంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని హింగం నివాసి. జోగి కల్మ కూడా ఇంటికి తిరిగి వచ్చారు.సదరు నాయకుడు బీజాపూర్ జిల్లాలోని బసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేంద్ర నివాసి. గంగలూర్ ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు మోతీ ఓయం కూడా లొంగిపోయారు. సదరు నక్సలైట్ నాయకుడు బీజాపూర్ జిల్లాలోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా నివాసి. రాష్ట్ర ప్రభుత్వం పార్టీ సభ్యులపై ఒక్కొక్కరిపై లక్ష రూపాయల రివార్డును ప్రకటించింది.

## చలకాని వెంకట్ యాదవ్ కి ఘన సన్మానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఘన విజయం సాధించి, ప్రప్రథంగా ఖమ్మం బార్ అసోసియేషన్ కి విచ్చేసిన చలకాని వెంకట్ యాదవ్ టీ ఎస్ బార్ కౌన్సిల్ మెంబర్ తమ అఖండ విజయానికి తోడ్పడిన సీనియర్, జూనియర్ , మహిళా న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేయడానికి వారు మంగళవారం ఖమ్మం బార్ అసోసియేషన్ కు విచ్చేయగా ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గద్దల దిలీప్ కుమార్ కీ ఘనంగా స్వాగతం పలికిన బార్ అసోసియేషన్ హల్ నందు పూల మాలలు, శాలువాలతో సత్కరించటం జరిగింది. ఖమ్మం బార్ అసోసియేషన్ కి చెందిన గోల్డ్ మెడలిస్ట్ సీనియర్ న్యాయవాది బీశ రమేష్, తన లా ఆఫీస్ కు చెందిన న్యాయవాదులు ,సంపసాల వరదరాజు, చాట్ల శ్రీకాంత్, కమటాల రేణుక, బన్నే రమేష్ , నడ్డి బోనేష్, అశోక్, శివ, స్వాతి, సాయి తదితరులు పూల మాలలు, ద్విశాలువాలతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఖమ్మం బార్ అసోసియేషన్ కి చెందిన బండారు నరేష్ బాబు , మలీదు నాగేశ్వరావు, సుంకర సత్యనారాయణ, నేరెళ్ల శ్రీనివాసరావు, కన్నెబోయిన నాగేశ్వరావు, ధూళిపాళ్ళ నాగేశ్వరావు, నూతనంగా ఎన్నికైన ఖమ్మం బార్ అధ్యక్షులు ఎడ్లపల్లి రమేష్, కొప్పుల రవి కుమార్ ,పలువురు ఖమ్మం బార్ అసోసియేషన్ కి చెందిన ,సీనియర్, జూనియర్ ,మహిళా న్యాయవాదు లందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి పూల మాలలు, ద్విశాలువాలతో సత్కరించటం జరిగింది, ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్, మాట్లాడుతూ న్యాయవాదులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించినట్లయితే నా వంతు సహకారం అందిస్థానని న్యాయవాదులకు సమస్యల మీద బార్ అసోసియేషన్ నుండి తీర్మానం చేసి పంపిస్తే దాని అమలు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, న్యాయ వాదుల హెల్త్ కార్డులు, స్టైఫండ్ పెంచేందుకు కృషి చేస్తానని న్యాయ వాదుల ప్రొటెక్షన్ యాక్ట్ లో ఏమైనా సవరణలు ఖమ్మం బార్ అసోసియేషన్ తరపున ప్రతిపాధిస్తే వాటి అమలు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారు అని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో కే కోడె త్రాచు, ఎస్ ఐ, ఎస్ కే మదార్, ఎస్ ఐ, జి భీమా, ఎస్ ఐ బి. పుల్లారావు, ఎస్ ఐ వి.వి. చార్యులు, ఏఎస్ ఐ బి. హరిబాబు, ఏఆర్ ఎస్ ఐ వి బాబు రెడ్డి, హెచ్ సి వై. జాన్ (హోంగార్డ్). ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హోంగార్డు అధ్యక్షులు బంకా శ్రీను, కంపెనీ కామాండర్ ఈ వెంకటేశ్వర్లు, డి రమేష్ , డి రవి , సి హెచ్ నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళశాలలో
# మాక్ పార్లమెంట్ విద్యార్థుల ప్రదర్శన

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 31.:సిరికొండ మండల కేంద్రంలో గల పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళశాలలో విద్యార్థులచే నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' (నమునా పార్లమెంట్) కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరికొండ తహసీల్దార్ (ఎంఆర్ఓ) టీ.రవీందర్, స్థానిక ఎస్ఐ జె.రామకృష్ణ హాజరై, రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులను ఉత్సాహపరిచారు. సభ విశేషాలు ఈ నమున పార్లమెంట్‌లో 9వ తరగతి విద్యార్థులు అధికార పక్షంగా 6,7,8 తరగతుల విద్యార్థులు ప్రతిపక్ష పాత్రలను పోషించారు. సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రస్తుత సామాజిక అంశాలపై అధికార పక్షాన్ని నిలదీశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఇండియా అమలు ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రభుత్వ చర్యలు మరియు ఇంధన ధరల నియంత్రణ మహిళల భద్రత వంటి అంశాలపై వాడి వేడి చర్చ జరిగింది. వీటన్నింటికీ అధికార పక్ష ప్రధానమంత్రి మరియు మంత్రులు ఎంతో అత్మవిశ్వసంతో ఓపికగా సమాధానలు ఇచ్చారు. కార్యక్రమ ఉద్దేశాలను వివరించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మాక్ పార్లమెంట్ నిర్వహణ వెనుక ఉన్న ప్రధాన లక్ష్యాలను వివరించారు. ప్రజాస్వామ్య అవగాహన విద్యార్థులకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మరియు పార్లమెంట్ కార్యకలాపాలపై (చట్టాల రూపకల్పన,చర్చలు) ప్రాయోగిక అనుభవం కల్పించడం. నైపుణ్యల అభివృద్ధి నాయకత్వ లక్షణలు, వాదన నైపుణ్యలు (డిబేటింగ్ స్కిల్స్) మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడం బాధ్యతయుత పౌరసత్వం సమాజ సమస్యలపై చర్చించి పరిష్కారలను ఆలోచించే సామర్థ్యని పెంపొందించడం



ద్వార వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడం రాజ్యాంగ విలువలు, హక్కులు మరియు కర్తవ్యాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, టీమ్ వర్క్ మరియు పరస్పర గౌరవన్ని పెంచడం జరుగుతుందిన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తహసీల్దర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల డైలాగ్ ఎక్స్ఛేంజ్ మరియు చర్చా విధానం అద్భుతంగా ఉన్నాయని, ఇది వారిలో ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవన్ని పెంచుతుందని ప్రశంసించారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె.రామకృష్ణ మాట్లాడుతూ నిజమైన పార్లమెంట్ సమావేశాన్ని ఇక్కడ ప్రత్యక్షంగా చూస్తున్నట్లుగా ఉందని విద్యార్థుల ప్రదర్శనను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు
## అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలను,ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 37 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మీర్జా కమల్షా బేగ్,37 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై వంక రామరాఘవయ్య (36) సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జున రావు లు మంగళవారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై**

**సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి , మార్చి- 31, నేటిశుభోదయ :జిల్లాలో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ..... రామగుండం పరిధిలో పలు చోట్ల డ్యామేజైన బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ మరో మారు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్&బీ, మిషన్ భగీరథ, ఎన్.పి.డి.సి.ఎల్, లోకల్ బాడీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన విద్యుత్ పోల్స్, త్రాగు నీటి పైప్ లైన్ , రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ఆ ప్రాంతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్యామేజ్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ ఫోన్ నెట్ వర్క్ సజావుగా



కొనసాగేందుకు వేసవి కాలంలో విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మెయింటెనెన్స్ పనుల నిమిత్తం కరెంట్ కోతులు విధించే అవసరం వస్తే బ్యాకప్ ముగిసే లోపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ సిగ్నల్, బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ సంబంధించి ప్రతి నెలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కాళిందిని,ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్ , సి సెక్షన్ సూపరిండెంట్ కుమారస్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్,ఐపిఎస్.**

**-వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం.**

**-గంజాయిను విక్రయిలకు పాల్పడే మూలాలపై నజర్.**



వరంగల్ ప్రతినిధి : మార్చి 31 నేటి శుభోదయ:కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా తో పాటు, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం, పేకాటను కట్టడి చేసేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ ఫోర్స్మెంట్ ద్వారా నియంత్రించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలో ఎర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని, చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా ప్రజల భాగస్వామ్యంతో కాలనీలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారులను




పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకోకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన అరైవ్ - అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న రీతిలో అవగహన కార్యక్రమాలు చేపట్టాలని, రాబోవు హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,కవిత, జనగామ ఏ.ఎస్పీ చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డిసిపిలు ప్రభాకర్ ,రవి, శ్రీనివాస్ తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్.ఐలు పాల్గోన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మార్చి -31 నేటి శుభోదయ:దీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగుల పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం రంగంపల్లి లోని సాయి గార్డెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరై పంచాయతీ అధికారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న జిల్లా పంచాయతీ అధికారి కు తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడంలో పంచాయతీ అధికారి కీలక పాత్ర పోషించారని, కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహిస్తూ బాధ్యతలను నెరవేర్చే వారని కలెక్టర్ గుర్తు చేశారు. పదవి విరమణ తర్వాత కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వానికి తమ సూచనలు సలహాలు అందజేస్తూ సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం వద్దురా శాంతి ముద్దు రా



ఒక దేశం పై ఒక దేశం బాంబులు పేలుస్తూ విధ్వంసాన్ని సృష్టిస్తూ కోలుకోలేని దెబ్బను తీస్తూ దేశానికి దేశాన్ని నాశనం చేస్తూ సంపదను సృష్టించే పరిశ్రమలను నేలమట్టం చేస్తూ తమ సరదా తీర్చుకుంటున్నారు అన్నమో రామచంద్ర అంటూ జన ఉక్కిరి బుక్కిరవుతున్నారు శవాల దిబ్బలు మృత కళేబరాలు కమురు వాసనలు వెదజల్లుతుంటే జాలీ దయ మానవత్వం మరుగైపోతుంది కయ్యానికి కాలు దువితే నీకు వచ్చే ఆనందం ఏంటి చావు దెబ్బ తీస్తే సంబరం ఎందుకు ఒక దేశం మరో దేశంతో సంబంధాలు కలిగి జీవనం సాగిస్తుంటే సహజ వనరులను మట్టు పెడితే దేశాల మనుగడకే ప్రమాదం భయంకర యుద్ధంతో బీకర పోరాటంతో పచ్చని పర్యావరణం బుగ్గిపాలవుతుంది ప్రపంచ పోలీసుగా వ్యవహరించే పెద్దన్న చోద్యం చూస్తూ యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నాడు గమనించండి పెద్ద మనసుతో ఆలోచించండి యుద్ధం వల్ల ఎవరికి లాభం ఎవరికి నష్టం కష్టాలు నష్టాలు తప్ప మిగిలేదేముంది యుద్ధాన్ని శాంతింప చేసి దేశాల ప్రగతికి జీవం పోయండి -పంజాల ఐలయ్య ఖమ్మం 9440324881

## అక్రమ సంబంధం కోసం అమానుషం భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త



వరంగల్ ప్రతినిధి : మార్చి 31 నేటి శుభోదయ:హైదరాబాద్ నగరంలోని మూసాపేట పరిసర ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి కట్టుకున్న భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులను హత్య చేసి, అనంతరం ఆ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించిన దారుణ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ స్రవంతిప్రవీణ్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. బోడ ప్రవీణ్, అదే తండాకు చెందిన బానోతు బద్రిబిఖ్యా దంపతుల రెండో కుమార్తె స్రవంతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు వారి దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా ప్రవీణ్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు సమాచారం.ఇదే క్రమంలో ఆ మహిళను రెండో వివాహం చేసుకున్న ప్రవీణ్, భార్యతో తరచూ గొడవలు పడుతూ దూరంగా ఉండేవాడు. కుటుంబ పెద్దలు పలుమార్లు పంచాయతీ నిర్వహించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేట ప్రాంతంలో మరోసారి పంచాయతీ జరగగా, ఇకముందు ఎలాంటి సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత తనదేనని ఒప్పుకొని, బాండ్ పేపర్ రాసి భార్యను తనతో తీసుకెళ్లాడు.అయితే ఇదంతా ముందే పథకం ప్రకారమే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌కు వెళ్లిన అనంతరం, మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి, బిర్యానీలో విషం కలిపి ఇద్దరు కుమారులతో పాటు భార్యను హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం వారిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్ల ఆన్లైన్ గడువు ఏప్రిల్ 8 వరకు పెంపు




జిల్లా కలెక్టర్ అంకిత్..:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31,( నేటి శుభోదయ ),జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి., భద్రాద్రి కొత్తగూడెం ద్వార అమలు చేస్తున్న యస్సీ కార్యచరణ ప్రణాళిక 2025-26 పథకాల నమోదుకు దరఖాస్తు గడువును ఏప్రిల్ 8 వ తేది వరకు పొడగించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ.ఏ.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అనుసందానం తో రవాణా విభాగానికి సంబంధించి ఈ వి ద్విచక్ర వాహనాలు, త్రిచక్రాల గూడ్స్ పాసెంజర్ వాహనాలు, పశుసంవర్ధక రంగంలో పాడి పశువులు మరియు సోలార్ పంప్ సెట్ వంటి పథకాలకు అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి కల అభ్యర్థులు ఆన్లైన్ పోర్టల్ ఆఅ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకొని దరఖాస్తు ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని హార్డ్ కాపీని మరియు అవసరమైన పత్రాలను జత పరచి గ్రామీణ ప్రాంతాల వారు ఎంపిడిఓ కార్యాలయం లో (లేదా) పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కార్యాలయం లో సమర్పించాలని తెలియజేసారు. మరిన్ని వివరాల కొరకు 9849905990 ను సంప్రదించాలని తెలిపారు.

## నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న

**పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్,ఖేడ్ ఎస్సై రావుల శ్రీశైలం**



నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలో బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం (మౌంట్ ఆఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాల రూపంలో నిర్వహించబడుతుంది. ప్రజల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.ఈ అవగాహన రథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అలాగే నారాయణఖేడ్ స్థానిక ఎస్సై రావుల శ్రీశైలం, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సాయి సంగమేశ్వర్, లింగాయత్ సమాజ పెద్దలు శంకర్ పాటిల్, జంగమ సమాజ ప్రముఖులు శివకుమార్ స్వామి, ఆనంద స్వామి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బ్రహ్మ కుమారి ఇన్‌చార్జ్ లక్ష్మీ బెంజి మాట్లాడుతూ.. నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో యువతలో చైతన్యం తీసుకురావడం, మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు సేవలందిస్తున్న జి ఎం ఆర్ ఫౌండేషన్

**- బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుఌప్పు మచ్చేందర్**




నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన యునుస్ తల్లిగారు కొద్దిరోజుల క్రితం మృతి చెందగా, ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుఌప్పు మచ్చేందర్ ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి మంగళవారం నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, సమాజంలో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే స్పందించి సహాయం చేయడం ద్వారా వారికి ధైర్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, కుసంగి లక్ష్మయ్య, జీఎంఆర్ ఫౌండేషన్ బిఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న తెలంగాణ రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31,( నేటి శుభోదయ ),తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది అంతేకాకుండా ప్రతి ఒక్క రేషన్ డీలర్ కి శ్రీరాములవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు యూకే శేఖర్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కోరం ముత్తయ్య , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర రామ, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగులోతు హేమ చందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య సాయి కౌశిక్ ,భద్రాచలం డివిజన్ అధ్యక్షులు భూక్యా సందీప్, జిల్లా కోశాధికారి భానోత్ బాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు గద్దం రమేష్ మరియు తదితరులు డీలర్లు కలిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్కి

## నాబార్డ్ వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ను ప్రారంభించిన ఖేడ్

**: ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం సిర్గపూర్ మండల పరిధిలోని వసర్ గ్రామంలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన వసర్ వాటర్ షెడ్ ప్రాజెక్ట్ నూతన కార్యాలయ పనులను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపునకు,వ్యవసాయ రంగానికి ఊతమివ్వడానికి వాటర్ షెడ్ ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా వసర్ మరియు పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయం ద్వారా వాటర్ షెడ్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు మరియు సహాయం అందిస్తామని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మరియు రైతాంగ సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాబార్డ్ అధికారులు, నా బార్డ్ దండం కృష్ణ తేజ, ఆర్వో రాధ రాణి, ఏడిఏ నూతన్ కుమార్, ఎన్జీవో చంద్ర శేఖర్, హన్మంత్ గ్రామ సర్పంచ్, విఠల్ రెడ్డి ఉప సర్పంచ్,వివిధ శాఖల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ఖేడ్ లో: డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఉచిత శిక్షణ



నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మండల కేంద్రంలోని స్కూల్ యూనిఫాంలు కుట్టేందుకు డ్వాక్రా మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు నారాయణఖేడ్ న్యాక్ ఇన్చార్జ్ నాగయ్య సార్, ట్రైనర్ సుమిత్ర తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం పక్కన నాలుగు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని మంగళవారం నారాయణఖేడ్ నేటి శుభోదయ ప్రతినిధి తో మాట్లాడారు. కుట్టు మిషన్ పై ప్రాథమిక అవగాహన ఉన్న మహిళలకు మాత్రమే ఈ శిక్షణ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆసక్తి గల మహిళలు ఈ అవకాశాన్ని చివరి రోజు కావడంతో సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

## రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బీ.నరసింహ చారి ఘన విజయం



రాజేంద్రనగర్,మార్చి 31(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ ఉప్పరపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు.పోటాపోటీన జరిగిన ఎన్నికల్లో దాదాపు 250 మంద న్యాయవాదులు తమ ఓటు హక్కు ద్వారా ఎన్ని కోవడం జరిగిందన్నారు.ఎస్ వెంకట్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.గెలిచిన అభ్యర్థులు సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని,సభ్యులైన ప్రతి ఒక్కరి సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేయాలని న్యాయవాదులు తెలిపారు.రాజేంద్రనగర్ ఉప్పరపల్లి ప్రధాన కార్యదర్శిగా బీ.నరసింహ చారి గెలుపొందారు.ఈ సందర్భంగా న్యాయవాదులు నరసింహ చారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ,సంఘం అభివృద్ధికి,తోటి న్యావాదులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.అర్ధరాత్రి వరకు జరిగిన ఎన్నికల్లో ప్రేమవతి పెట్ చెందిన నరసింహ చారి ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు.ఈ పదవి కాలం ఒక సంవత్సరం పాటు ఉంటుందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన

### ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సంజీవన్ రావ్ పేట్ గ్రామానికి చెందిన భుజం పారవ్వ గారికి 45,000 రూపాయలు, మరియు ఉప్పరి లక్ష్మయ్య గారికి 33,000 రూపాయలు. కంగ్టి మండలం తుర్కవడగామ గ్రామానికి చెందిన పీరవ్వ 9500 రూపాయలు. నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన విజయకుమార్ గారికి 35,000 రూపాయలు. వారి వారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, ఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి,సర్పంచులు వెంకటేశం, భూపాల్, శరణప్ప మాజీ సర్పంచులు నవాబ్ పటేల్,రాజు నాయక్, రవీందర్ నాయక్, రాజప్ప, ఉప సర్పంచ్ రామచందర్ పటేల్,నాయకులు పవన్ పాటిల్, సుధాకర్, సత్యం, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్, ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి




నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి :నారాయణఖేడ్ పురపాలక సంఘం నారాయణఖేడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశంలో మంగళవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక అంచనా బడ్జెట్‌ను, అలాగే 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించబడిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు, కౌన్సిలర్లకు సూచించారు. వార్డుల వారీగా అవసరాలను గుర్తించి నిధులను పారదర్శకంగా వినియోగించాలని, నారాయణఖేడ్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్,బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి,మహేష్ చౌహన్,షారుఖ్ ఖాన్,సురేఖ విట్టల్,సుబుర్,మైతాబ్, వివేకనంద,లక్ష్మణ్,విజయ్ బుజ్జి, అభిషేక్ షేట్కార్,నజీబ్,రామ కృష్ణ, ప్రజాప్రతినిధులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఖేడ్ మున్సిపల్ 8.వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఖేడ్

: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

- నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షేట్కార్

- మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్





నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 8.వ వార్డు (మాన్సూర్ పూర్) లో అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగానే వార్డు నివాసురా లు అయినటువంటి కే.లచ్చమ్మ,పూలమ్మ,సుజాత,సక్కమ్మ గారి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, భూమిపూజ (శంకుస్థాపన) చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్మన్ మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను నిజం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి గూడు కల్పించడమే లక్ష్యమని, ఎంపికైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ బాణపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుక్ ఖాన్, కర్ర మహేష్ చౌహన్,సురేఖ విట్టల్,సుబుర్, మైతాబ్ వివేకనంద,లక్ష్మణ్,కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8 లోపు ఎస్సీ యువతీ యువకులు వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మార్చి -31 నేటి శుభోదయ: ఏప్రిల్ 8 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు.నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు ఏప్రిల్ 8 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ .ఐఐ లో నమోదు చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బెల్ట్‘పై కొరవడిన నిఘా..!

- గ్రామాల్లో పేదోడి కడుపు కొడుతున్న బెల్ట్ షాపులు
- మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం వ్యాపారుల దందా
- ఆటోల్లో గ్రామాలకు విచ్చలవిడిగా తరలిస్తున్న మద్యం
- గ్రామాల్లో తాగి నది రోడ్లపై పందుకుంటున్న మందుబాబులు

నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి :మద్యం ఏరులై పారుతుంది. రోడ్ల పైనే గ్లాసులు గలగలలాడుతున్నాయి. వందల సంఖ్యలో వెలసిన బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. మండల పరిధిలో.. వీధికి ఒక బెల్టు షాపు. పేరుకే కిరాణా దుకాణం.. నడిపేది మద్యం బెల్ట్ దందా.. వైన్ షాప్ దక్కించుకున్న నిర్వాహకుడు చిన్న చిన్న బెల్టు షాపులకు మద్యాన్ని నేరుగా ఆటోలతో సప్లై చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. షాపు నిర్వాహకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా... జోరుగా సాగుతోంది. నారాయణఖేడ్ మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులు పొద్దు అదుపు లేకుండా వెలుస్తున్నాయి.. ముద్యం క్రయ విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం 5:30 నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్ట్ షాపుల్లో మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవలసిన ఎక్సైజ్ అధికారులు. ఈ పని మాది కాదన్నట్టు నేల నాడు వారి మామూళ్లు రాకపోవడంతో అప్పుడు ఏదో దాడి చేస్తున్నట్టు నటించి వారి మామూళ్ళు వారికి రాగానే ఆ పక్క కన్నిలైన



చూదరని ప్రజలు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ పరివేక్షణ తనిఖీలు లేకపోవడంతో బెల్టు షాపు నిర్వహకులకు హద్దు చదుపు లేకుండా



అధిక ధరలకు అమ్ముతూ మమ్మల్ని ఆపేది ఎవరు, అంటూ ఎక్సైజ్ శాఖ వారికి సవాల్ విసురుతున్నారు. కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడి కష్టాన్ని మద్యం నిర్వహకులు దోసుకుంటున్నారు. నారాయణఖేడ్ మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ఐదు నుండి పది బెల్టు షాపులు హద్దు అదుపు లేకుండా షాపులనిర్వహణ కొనసాగుతుందంటే. ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో ఎవరైనా చూస్తే కిరాణా దుకాణం లేదా హోటల్ అందులో నడిపేదంతా మద్యం వ్యాపారమే అందులో కూర్పోవడానికి మళ్లీ సిట్టిం గులు.. వైన్ షాపులకె సిట్టింగులు లేవనే అధికారులు.. బెల్ట్ షాపులు మాత్రం గ్రామాల్లో సిట్టింగులతో కొనసాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులు సమయపాలన లేకుండా, తెల్లవారుజాము 5:30 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మటం మొదలవుతుంది. దీనివల్ల గొడవలకు కారణం అవుతున్నాయి. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా, నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో రోడ్డు మీద పడి తొర్లుతున్నారులి నారాయణఖేడ్ పట్టణంలో ఉన్న వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి, ఆటోల్లో తరలిస్తున్నారు. మద్యం బాటిల్ పై ఎంఆర్ పి లేటు పైన రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హోటల్లు, కిరాణా షాపులు బెట్టు షాపులుగా తయారవుతున్నాయి. వైన్ షాపుల టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల బెల్ట్ షాపుల వారికి ఒక బాటిల్ పైన రూ.10 అదనంగా తీసుకొని విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారులు దేవాలయాల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికీ, గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా. సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తు లో ఉండి పట్టించుకోవడం లేదన ఆరోపణలు ప్రజల నుంచి. వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపులు నిషేధించే శాఖ పని చేయనప్పుడు ఆ శాఖకు జీతాలు ఎందుకని సామాన్య ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను రూపంలో నగదును ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ ఎందుకు పనిచేయటం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో మద్యానికి బాని పైన కొందరు వ్యక్తులు ఆనారోగ్యం పాడవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు జరుగుతున్న గాని ఏమాత్రం భాధ్యత లేకుండా సంబంధిత శాఖ వ్యవహరించటం ఆశాస్పదంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెట్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. గ్రామాల్లో మహిళలు వారి భర్తలకు ఎంత చెప్పినా తాగుడు మానకపోవడంతో వారు చేసేదేమీ లేకపుట్టింటికి వెళ్ళి పోతున్నారు. దాంతో భర్తలు మరి తాగుడుకు బానిసై రోడ్లపైనే తొర్లుతుం న్నారు. కాయ కష్టం చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. దీంతో వారి పిల్లలు కూడా తల్లిదండ్రులకు దూరమై రోడ్డున పడుతున్నారు. ముఖ్యంగా యువత కూడా మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల



మధ్య అల్లరులు, గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం ఏమిటని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సంతాప సభలో

### సిపిఐ ఎమ్మెల్యే కూనం నేని సాంభ శివరావు

### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

### ఎర్ర జెండాకి మరణం లేదు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)మార్చి 31:ప్రశ్నించే వారిని తొక్కాలని మిగితా పార్టీలు చూస్తారు అసెంబ్లీలో షోషల్ మీడియా కట్టడి పై ఒక చట్టం ప్రవేశ పెట్టారు...ఇదొక విచిత్ర చట్టం.బీజేపీ ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తుంది బీజేపీ కు కాంగ్రెస్ కు తేడాలేదు కేంద్రం లో బీజేపీ ప్రశ్నించే వారిని తొక్కలని చట్టాలను చేస్తున్నారు.. ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అదే చేస్తుంది కమ్యూనిస్టులు లేనిది చట్టాలు లేవు..దేశంలో ప్రజలకోసం చేసిన ప్రతీ చట్టం వెనక కమ్యూనిస్ట్ పార్టీ ఉంది మేడే రోజు ప్రధానమంత్రి అయినా ముఖ్యమంత్రి అయినా ఎర్ర జండానే ఎగరావేయాలి కమ్యూనిస్ట్ ని అణిచివేయాలని ఆనాడు హిట్లర్ చూశాడు.నేడు అమితాషా చూస్తున్నాడు పారిష్ దేశంలో మేయర్ గా కమ్యూనిస్ట్ గెలిచాడు మన రాష్ట్రంలో కొత్తగూడం లొ సిపిఐ పార్టీ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంది ఎమ్మెల్యే, ఎంపీ లు ఉంటేనే కమ్యూనిస్ట్ ఉన్నట్టు కాదు.ప్రజాసమస్యలు ఉన్నన్ని రోజులు లక్షలాది మందితో ఖమ్మం జిల్లాని ఎర్ర సముద్రంగా మరి భారీ సభ నిర్వహించము.కమ్యూనిస్ట్ పార్టీ ఉనికి లేదన్నవారికి ఆ సభనే సమాధానం.అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.కమ్యూనిజం మాత్రమే శాశ్వతం కమ్యూనిస్ట్ లేని సమాజం ఊహించలేము కొండిగారి రాములు పోరాట స్ఫూర్తి ని మనం ఆదర్శంగా తీసుకోవాలి పోరాడితే పోయేదేమి లేదు బానిస సంఖ్యళ్ళు తప్ప బీజేపీ, బిఆర్ఎస్ కాంగ్రెస్ లు అవినీతి సంపాదనపై ఒకరిపై ఒకరు విమర్శించు కుంటున్నారు కమ్యూనిస్ట్ పార్టీగా నేను ప్రజా సమస్యల పై పోరాడుతున్న ప్రజలకు కావాల్సింది వాటా... రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కాదు నిజమైన ప్రజాపాలన అంటే పేదరిక నిర్మూలన. పేద వారిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టాలి కేరళలో కటిక పేదవాడు లేడు.. అక్కడ కమ్యూనిస్ట్ పార్టీ ఉంది కాబట్టి అది సాధ్యం అయ్యింది ఎర్ర జెండా అంటే కన్నతల్లి.కన్నతల్లికి కాలంకం తెవొద్దు.. మావోయిస్టులు మా రక్తమే... మావోయిస్టులను అమితాషా తాత్కాలికంగా అణిచివేయొచ్చు... కానీ కమ్యూనిస్ట్ పార్టీ ని అణిచివేయలేరు ఈ రోజు నివాళ్లు అర్పించే ప్రతీ నాయకుడు కమ్యూనిస్ట్ పార్టీలో పుట్టిన వారే అధికారంలో ఎవరు ఉండాలో నిర్ణయించేది కమ్యూనిస్ట్ పార్టీనే ప్రతీ ఎన్నికల్లో కమ్యూనిస్ట్ లు పోటీ చేయాలి.ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు సంఖ్య కాదు ఎర్ర జెండా గ^ర్తు ప్రజల్లోకి వెళ్ళాలి వచ్చే ఎన్నికల్లో నాతో పాటు ఇంకా చాలా మంది శాసనసభలో అడుగుపెట్టాలి శాసనసభలో నేను ఒక్కడిని ఉన్న 119 మంది తో సమానం... జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికల్లో కమ్యూనిస్ట్ లు పోటీ



చేయాలి ఇంటింటికి సిపిఐ పార్టీ చేరాలి రానున్న రోజులన్ని పోరాటల కాలమే

## మనందరి కర్తవ్యం - నశాముక్త్ భారత్




నారాయణఖేడ్ మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి:భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మానసికంగా శారీరకంగా సుద్రుడమైన యువతతోనే సాధ్యమని, అందుకోసం యువత డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అప్పుడే నషాముక్తు భారత్ సాధ్యమవుతుందని పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బ్రహ్మ కుమారి సమాజం ఆధ్వర్యంలో నషాముక్తు కార్యక్రమంలో మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మాఫియా , మత్తు పదార్థాలు సోషల్ మీడియా నుండి విద్యార్థులు దూరంగా ఉండి తమ తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చుకోవాలన్నారు . తమ లక్ష్యసాధన కోసం విద్యార్థులు నిరంతరం విద్యా అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం యాదగిరి, రాజశేఖర్,లక్ష్మణరావు, చంద్రశేఖర్ ఆచార్య, దన్ సింగ్(ఉపాధ్యాయుడు), హమీద్, బ్రహ్మకుమారి సమాజం సభ్యులు లక్ష్మీదీది, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు .

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొవ్వూరి సంగమేశ్వర్ నియామకం



సదాశివపేట మార్చి 31 నేటి శుభోదయ ప్రభుత్వం :తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా కోవూరు సంగమేశ్వర్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వూరు సంగమేశ్వర మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి అవకాశం రావడం తాను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో బిజెపి మరింత బలోపేతంగా చేయడానికి కృషి చేస్తానని, తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర బిజెపి పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి శారద



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మార్చి -31,నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను స్థానిక ఐటిఐ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారి శారద పాల్గొని విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు 800 మీటర్స్ పరుగు పందెం పోటీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా యువజన క్రీడా అధికారి సురేష్ మాట్లాడుతూ..... జిల్లా స్థాయిలో మొత్తం 28 మంది బాల బాలికలు రావడం జరిగింది. దీనిలో ఎంపిక కాబడిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ్,పెద్దపెల్లి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల శోభారాణి, కొమురోజు శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం : మహిళను మహాలక్ష్మిగా గౌరవించడం మన సంస్కృతి. మహాలక్ష్మి పథకం



సంగారెడ్డి జిల్లా మార్చ్ 31 నేటి శుభోదయ ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి టి.జి.ఎస్.ఆర్.టి.సి నడిపే బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం 09 డిసెంబర్ 2023 నుండి కల్పించడం జరగింది. ప్రయాణించే దూరంపైన, ప్రయాణించే పర్యాయాలపైన ఎటువంటి పరిమితి లేదు. ఈ పథకం ద్వారా తేదీ 29.03.26. వరకు రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయడం జరిగింది దీని ద్వారా 10,000 కోట్ల రూపాయలు మహిళ మణులు ఆదా చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి న్యూ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్మన్ కూన వనిత సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ మహిళా కౌన్సిలర్ మెజారిటి సభ్యులు అధిక సంఖ్యలో హాజర్ అయినారు, మరియు రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్, సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ పాల్గొనడం జరిగింది.రీజనల్ మేనేజర్ విజయభాస్కర్ ప్రసంగిస్తూ ఇప్పటివరకు సంగారెడ్డి డిపోలో 2 కోట్ల మంది 55 లక్షల 65 వెయ్యిల మహిళ ప్రయాణికలు ఈ సదుపాయం వినియోగించుకొని సుమారు 90 కోట్ల 74 లక్షల రూపాయలు నగదు ఆదా చేసుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో 4 కోట్ల 98 లక్షల 10 వెయ్యిల మంది మహిళలు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం ఉపయోగించుకొని 224 కోట్ల 68 లక్షల రూపాయలు ఆదా చేసుకోవడం జరిగింది.మున్సిపల్ ఛైర్మన్ కూన వనిత సంతోష్ ప్రసంగిస్తూ మహిళలను మహాలక్ష్మి గా కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము అని



ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం వల్లన మహిళలకు చార్జీల రూపంలో డబ్బులు ఆదా అవుతున్నాయి బస్సులో ప్రయాణించే మహిళలకు స్వతహాగా ధైర్యంగా పల్లె నుంచి పట్టణాల కు ప్రయాణం చేస్తున్నారని వారి లో ఆత్మస్థైర్యం పెరిగిందని, బస్సులో ప్రయాణించే మహిళలను శాలువా బహుమతి తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా మణులు మరియు ఆర్టీస్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.డిపో మేనేజర్ సంగారెడ్డి డిపో

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై కలెక్టర్ సమగ్ర పరిశీలన



సంగారెడ్డి, మార్చి 31 నేటి శుభోదయ ప్రతినిధి :జిల్లాలో విద్యా మరియు శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు.మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు.తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశుభ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు మరియు ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పిమ్మట మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంతరెడ్డి, హౌసింగ్ ఏఈ,తదితరులు పాల్గొన్నారు.




# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

**– ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం

**పదవి విరమణ పొందుతున్న అధికారులు మొగులయ్య, ఎస్ఐ, ఖధీరుద్దీన్ ఆర్.ఎస్ఐ,శ్రీనివాస్ రెడ్డి పిసి లను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




సంగారెడ్డి జిల్లా మార్చ్ 31 నేటి శుభోదయ ప్రతినిధి: జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో మొగులయ్య (ఎస్ఐ), ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ), శ్రీనివాస్ రెడ్డి (పీసీ)లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మొగులయ్య, ఎస్ఐ (1987) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సమర్థవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్‌గా ఎదగడం వారి కృషికి నిదర్శనం అన్నారు. నారాయణఖేడ్, సంగారెడ్డి, జోగిపేట, వంటి పోలీసు స్టేషన్‌లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు.సయ్యద్ ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ) (1983) సంవత్సరంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, కంమాండెంట్ రైటర్ గా, డిఎస్పీ రైటర్ గా, ఆర్.ఐ రైటర్ గా, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సాధారణ విధులను నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని తెలిపారు. సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా, ఉన్నతాదికారుల నుండి రివార్డ్ లను అందుకుంటూ, అంచెలంచెలుగా పదోన్నతులు పొంది ఆర్మ్డ్ సబ్-ఇన్స్పెక్టర్ హోదాకు చేరడం వారి ప్రతిభకు నిదర్శనం అన్నారు.శ్రీనివాస్ రెడ్డి (పీసీ) (1993) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సాధారణ విధులు, రైల్ వే లో సైతం సమర్థవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు.మొగులయ్య (ఎస్ఐ), ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ), శ్రీనివాస్ రెడ్డి (పీసీ) లు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా మిగిలిన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరపున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఎఆర్ డియస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్ఐ లు రాజశేఖర్, డానియెల్, సురేష్ మరియు రిటైర్డ్ అవుతున్న అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**: జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్.**



సంగారెడ్డి జిల్లా మార్చ్ 31 నేటి శుభోదయ ప్రతినిధి :శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 30 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలుచేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# 99 రోజుల ప్రణాళికలో ఆకస్మిక తనిఖీలు



కేశంపేట, నేటి శుభోదయ:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు కేశంపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి. ప్రత్యేక అధికారి శ్రీమతి రమాదేవి కొండారెడ్డిపల్లి, చౌల్లపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి మార్చి 6 నుండి ఇప్పటి వరకు అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. గ్రామ పారిశుధ్యం, రోడ్ల పరిశుభ్రత, మోరీల శుభ్రపరిచే పనులు, వైట్ పెయింట్ బోర్డులు, లోగోలు ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలు, అంగన్వాడీలు, ఇందిరమ్మ ఇండ్లు, సెగ్రేగేషన్ షెడ్డులు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై సమగ్రంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి కిష్టయ్య, చౌల్లపల్లి సర్పంచ్ వజ్రమ్మ, గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అధికారులు గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

## అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం

**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ )**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలాని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ, వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంత వరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చక పోవడం బాధగా అనిపించిందని , ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని , ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు . దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని , దాంతో మరింత ఆలస్య మవుతుందని విజయశాంతి తెలిపారు. దానిపై ఉద్యమ కారులందరూ హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం , రడశీ సురేష్ , లింగన బోయిన సతీష్ , బత్తిన మధుగౌడ్ , రవిచంద్ర చౌహాన్ , ఎస్ డి బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , భుక్య శ్రీనివాస్ నాయక్ , అజ్మీరా వీరన్న నాయక్ , ఎస్.కే.సలీం , గాజుల రవి , మెట్టు వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాస్ , దొడ్డా శ్రీనివాస్ రెడ్డి , రవీంద్ర నాయక్ , కొట్టే ఉపేందర్ , గాలి రాము గౌడ్ , యాకుబ్ , బచల పద్మాచారి , యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .

# మహబూబ్ సాగర్ చెరువు లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం



సంగారెడ్డి మార్చ్ 31 నేటి శుభోదయ ప్రతినిధి :31-03-2026 నాడు ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి పట్టణ శివారు లోని మహబూబ్ సాగర్ చెరువు లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం వ!! 40-45 సం!!రాలు కలిగి ఉండి చెరువు నిటిలో తేలి ఉన్నది, సమాచారం అందుకున్న సంగారెడ్డి పోలీసువారు చెరువు వద్దకు వెళ్లి మున్సిపాలిటీ సిబ్బందితో, అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి శవాన్ని చెరువులో నుండి బయటకు తీయించినారు. అట్టి మగ వ్యక్తి శవం పూర్తిగా ఉబ్బిపోయి, కళ్ళు ముఖం ఉబ్బి గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నది. శవం యొక్క శరీరం పై ఉన్న చర్మం ఊడిపోతూ ఉన్నది, అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందజ 40 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉంటాడు, తన యొక్క ఒంటిపై కేవలం షార్ట్ (లాగు) ధరించి ఉన్నాడు. అట్టి షార్ట్ (లాగు) ని తనికి చేయగా, ఎలాంటి ఆధారాలు లభించలేవు. అట్టి గుర్తు తెలియని వ్యక్తి (శవం) చావుకు కారణం తెలియడం లేదని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ ర్రా. రామునాయుడు తెలిపినారు. సమాచారం తెలిసిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ 8712656718 కి సమాచారం తెలియపరచవలసినదిగా తెలిపినారు.

# పరీక్షల నిర్వహణ బాధ్యతల నుంచి తొలగింపు




(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 31:)మహేశ్వరం మండల కేంద్రం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రం మోడల్ స్కూల్ నందు చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఇ.గోపి 28.3.2026 రోజున గణితం పరీక్ష రోజు ఒక విద్యార్థి పరీక్ష హాల్లోకి ఫోన్ తీసుకెళ్లిన విషయం విద్యార్థి యొక్క ఫోన్ రింగ్ కావటం వలన గుర్తించి అతని నుంచి ఫోన్ తీసుకొని పోలీసు స్టేషనులో అప్పగించడం జరిగింది.పరీక్ష హాల్లోకి వెళ్ళే ముందు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాల్సి వుంటుంది.పరీక్షల విధుల్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వలన ఈ సంఘటన జరిగిందని ధ్రువీకరించారు.అదే విధంగా ఇట్టి విషయాన్ని చీఫ్ సూపరింటెండెంట్ ఇ.గోపి,జిల్లా అధికారుల దృష్టికి తీసుకపోలేదని ప్రాథమిక విచారణలో తేలింది.ఇట్టి విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ పీవీ శ్రీహరి అతనిని పరీక్షల విధుల్లోంచి తొలగించి షోకాజ్ నోటీసులు జారీ చేయమని డిఈవో కి ఆదేశాలు జారీ చేశారు. ఇ.గోపి స్థానంలో సీనియర్ టీచర్ అంబిక చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్నారు.జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలానుసారం నోటీసుకి వివరణ అందిన తర్వాత విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి పత్రిక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ పరీక్షల విధుల్లో సైతం నిర్లక్ష్యం వహించినందుకు ఇరవై రోజుల క్రితం విధుల్లో నుంచి తప్పించారు.

# కొత్తూరు మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం

**బడ్జెట్ సమావేశానికి విచ్చేసిన షాద్నగర్ ఎమ్మెల్యేకు స్వాగతం**




కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించిన సుమన్


షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 31: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మున్సిపల్ లో బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొండారెడ్డి సుమన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,కమ్మరి జయమ్మ జనార్ధన్ చారి,మాజీ సర్పంచ్ జగన్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు రవికుమార్ గుప్తా,చిల్కమర్రి నరసింహ,పెంటయ్య యాదవ్, చింత సాయి తేజశ్వర్,నరసింహ గౌడ్,విక్రమ్,తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక పద్ధతుల్లో విజయవంతమైన శస్త్రచికిత్సలు

**పెద్దపల్లి జిల్లా సూపర్డెంట్ డాక్టర్ కె. శ్రీధర్**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మార్చి -31,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా జమ్మికుంట మండలానికి చెందిన 50 సంవత్సరాల ఒక మహిళ, సిపిడిఓ కార్యాలయంలో సూపర్వైజర్‌గా పనిచేస్తూ, గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండగా డి డబ్ల్యు ఓ పెద్దపల్లి గారు స్పందించి, మాతా శిశు ఆసుపత్రిలో ఆధునిక సదుపాయాలు మరియు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని జిల్లా ఆసుపత్రి పెద్దపల్లికి వెళ్లాలని సూచించారు.అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా గర్భాశయంలో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఇదే సమయంలో, చికురాయి (పెద్దపల్లి జిల్లా)కు చెందిన 42 సంవత్సరాల మరో మహిళ కూడా తీవ్రమైన రక్తస్రావంతో జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. ఇద్దరు పేషెంట్లను పరిశీలించిన అనంతరం, నిపుణులైన వైద్యుల బృందం ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) శస్త్రచికిత్సను ఈరోజు విజయవంతంగా నిర్వహించి గడ్డలను తొలగించారు. ఓదెలకి చెందిన 32 సంవత్సరాల మహిళకు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను మరియు టుబెక్టమి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మరియు నిమ్మనపల్లి కి చెందిన 55 సంవత్సరాల మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. సదరు పేషెంటుకు కూడా అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, డాక్టర్ మీరాజ్, డాక్టర్ రవళిక మరియు అనేస్తేషియా డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని. ఈ ఆపరేషన్ లలో సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ కూడా పాల్గొన్నారు. మరియు ఈ నాలుగు సర్జరీలు చేసిన వైద్య బృందాలను, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ ను , సూపరింటెండెంట్ లను సంప్రదిశీచగలరు. లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ గారు తెలియచేయడమైనది. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.



# కొత్తూరు మున్సిపాలిటీ బడ్జెట్ రూ.36.51 కోట్లు

**బడ్జెట్ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు స్వాగతం**

**శాలువాతో సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 31: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మున్సిపాలిటీ 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.36.51 కోట్లు అంచనా బడ్జెట్ కు పాలకవర్గం ఆమోదం తెలిపింది. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు భాగ్యస్వామ్యంతోపాటు మున్సిపాలిటీ ఆదాయం పెంచడం ద్వారానే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అన్ని రకాల పనులు,అదనపు డిపాజిట్లు, ప్లాన్ గ్రాంట్,నాన్ ప్లాన్ గ్రాంట్, ఇతర అభివృద్ధి పనుల నిధులతో కలిపి మొత్తం రూ .36.51 కోట్లుతో బడ్జెట్ రూపొందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్లు మాధవి గోపాల్ గౌడ్,చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్,వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జయమ్మ జనార్దన్ చారి, మాదారం నరసింహ గౌడ్, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



వైరా నేటి శుభోదయ) :వైరా మండలం లోని గ్రీన్ ఫీల్డ్ హైవే ను ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్టు మేనేజర్ దివ్య తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప రిశీలించారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవరం గ్రామం నుంచి వైరా పట్టణం రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని,వాహనదారులు సీట్ బెల్ట్ ,హెల్మెట్లు ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ సారంగపాణి,సిఐ వెంకటప్రసాద్,ఎస్సైలు పాల్గొన్నారు.

## షాద్ నగర్ చౌరస్తా విస్తరణకు రంగం సిద్ధం

**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**చౌరస్తా ప్రాంగణాన్ని పరిశీలించిన హెచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 31: ఎంతోకాలంగా షాద్ నగర్ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న చౌరస్తా విస్తరణ కార్యక్రమం త్వరలోనే అధికారులు చేపట్టే అవకాశాలు ఉన్నాయని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ చౌరస్తాలో హెచ్ఎండిఏ శాఖకు చెందిన ఏఈ విశ్వతేజ సందర్శించి ప్రాంగణాన్ని పరిశీలించారు. చౌరస్తా విస్తరణలో భాగంగా సదర్ ప్రాంతాన్ని తిలకించారు. ఈ సందర్భంగా చౌరస్తా విశేషాలను స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, పెంటయ్య, కళ్యాణ్ కార్ దిలీప్, నాయకులు ముబారక్ అలీ ఖాన్, సాదిక్, వీర్లపల్లి మహబూబ్ తదితరులు వారి వెంట ఉన్నారు. ఎంతోకాలంగా చౌరస్తా విస్తరణ పనులు చేపట్టేందుకు రంగం సిద్ధం అయ్యిందని అయితే అన్ని అవసరాలకు అనుగుణంగా ప్రజా సౌకర్యార్థం చేపట్టబోయే పనులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిలబడతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో పట్టణ అభివృద్ధికి పూర్తి సహకారం ప్రజలు వ్యాపారస్తులు అందిస్తున్నారని చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పూజలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 31:రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఫరూక్ నగర్ శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవములు భాగంగా మంగళవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, ఆలయ అర్చకులు అదనపు కలెక్టర్ చంద్రారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కె కె కృష్ణ, పెంటయ్య, దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, పెద్ది రాం మోహన్, కానుగు రాం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం
# చైర్మన్ గా అవధాని మోహన్ శర్మ

**నూతన పాలక మండలిని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ**



మంథని/ కాళేశ్వరం, మార్చి-31 నేటి శుభోదయ:పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన పాలకవర్గ అధ్యక్షులుగా అవధాని మోహన్ శర్మ ను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మోహన్ శర్మ గతంలో 2015లో ఒక సంవత్సరం పాటు పాలక మండలి అధ్యక్షులుగా సేవలందించారు. అలాగే శ్రీ సరస్వతి పుష్కరాల సమయంలో 2015మే 15నుండి 2025మే 26 వరకు పుష్కరాల కమిటీ అధ్యక్షులుగా సైతం సేవలందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి అంత్య పుష్కరాలకు 2026 మే 22 వరకు చైర్మన్ గా నియమించింది. గతంలో సంవత్సరకాలం మాత్రమే పాలకమండలి ఉండేది. అలాగే 2027 మేలో వచ్చే గోదావరి పుష్కరాల వరకు మోహన్ శర్మనే అధ్యక్షులుగా ఉంటారు. ప్రస్తుతం పాలకమండలి పాల పరిమితిని రెండు సంవత్సరాలుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ శర్మ మాట్లాడుతూ స్వామివారి సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా తనకు స్వామి వారికి సేవ చేసే భాగ్యం కలిగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, దేవాలయ శాఖ మంత్రి కొండ సురేఖలకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గం సభ్యులుగా మంచినీళ్ల దుర్గయ్య, జలివంచ సీతారాం, సుంకరి సీతయ్య, గండెసిరి సత్యనారాయణ, కుంభం పద్మ, బీసుని నరసయ్య, అడ్డూరి శ్రీధర్ రావు, కాటం సత్యం, దొడ్ల అశోక్, దేవర శ్యాంసుందర్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహనా సదస్సు


**వరంగల్ ట్రాఫిక్ సిఐ కే సుజాత**



వరంగల్ ప్రతినిధి : మార్చి 31 నేటి శుభోదయ:వాహనాలను నడిపే ఆటో డ్రైవర్లు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని, ఇన్సూరెన్స్ విధిగా చేయించాలని, ఆటో లలో పరిమితికి మించి ప్రయానికులను ఎక్కించరాదని, మోటార్ వెహికల్ ఆక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని, ఆటో డ్రైవర్స్ యూనిఫారం ధరించాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత సూచించారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం వద్ద ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అరైవ్, అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని, మితిమీరిన ప్రయాణికులను ఎక్కించకూడదని తెలిపారు.అలాగే, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ భారత్ నగర్ కాలనీలో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యేకు,మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 31: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ న్యూ భారత్ నగర్ కాలనీ ప్రజలు ఏడాది పాటు నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే టెన్ పర్సెంట్ ల్యాండ్ లో వాటర్ ట్యాంకు నిర్మించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుగా లావణ్య దేవేందర్ యాదవ్ కు వినతి పత్రం న్యూ భరత్ నగర్ కాలనీవాసులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దాదాపు రెండేళ్ల పాటు తాగునీరు సరఫరా చేసే పైపులు రోడ్డు పనుల్లో ధ్వంసం అయ్యాయని వారు తెలిపారు.న్యూ భరత్ నగర్ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజల కష్టాలు తీర్చాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో లక్ష్మణ్,రూప్సింగ్,రాజు,యాదగిరి, శ్రీను,సురేష్,ప్రభు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ...

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**జూన్ 2 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.**




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మార్చి- 31, నేటి శుభోదయ: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక అదనపు సంస్థల కలెక్టర్ జె. అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు వివరించడంలో ఎటువంటి లోపాలు ఉండవద్దని అన్నారు. గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ మంత్రి వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామ సభ ముఖ్యమంత్రి సందేశం తో ప్రారంభించాలని అన్నారు. ప్రభుత్వం పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామంలో చదివి వినిపించాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం , ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమం తో పాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పని చేస్తుంది అనే భావన ప్రజలలో వచ్చేలా అధికారులు పని చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.లిసీఎస్ కే.రామ కృష్ణ రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ ప్రోగ్రాం కు మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభలో నూతన సాగు పద్ధతులు, పంట మార్పిడి విధానం, యూరియా వాడకం తగ్గించడం, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి పలు అంశాల పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభ నిర్వహణకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభ తరహాలో మున్సిపాలిటీలలో వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వార్డు సభలను పూర్తిస్థాయిలో రికార్డు చేసే ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు



సభలలో ప్రజలకు వివరించాలని సిఎస్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## వ్యవస్థాపకులతో ఉపాధి అవకాశాలు

**మంథని డిగ్రీ కళాశాలలో శాతవాహన యూనివర్సిటీ ప్లేస్మెంట్ అధికారి డా. మనోహర్**



మంథని, మార్చి31, నేటి శుభోదయ:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని లో ఎంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ పై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు అయిన మంగళవారం రిసోర్స్ పర్సన్ గా హాజరైన శాతవాహన యూనివర్సిటీ ప్లేస్మెంట్ అధికారి డా. మనోహర్ మాట్లాడుతూ వ్యవస్థాపకులతో వ్యాపార అభివృద్ధి అవకాశాలు పెరిగి తద్వారా ఎక్కువ మందికి ఉపాధి లభించగలదని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు తమ ఆలోచనలతో తయారుచేసిన వ్యాపార అభివృద్ధి ప్రాజెక్టు నివేదికలను పరిశీలించి సూచనలు చేశారు. తదనంతరం ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణా కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని కి నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు ఉమేష్ కుమార్ కు రిజిస్ట్రార్ సతీష్ కుమార్ సార్ కు యూనివర్సిటీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రంగ ప్రసాద్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. మనోహర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ద్వారా వ్యాపార అభివృద్ధి ఆలోచన లో పెరుగుదలతో స్వయం ఉపాధితో పాటు ఇతరులకు ఉపాధి కలిగించే నైపుణ్యం చేకూరుతుందని తెలియజేస్తూ కళాశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను ఈ ప్రాంత విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. తదనంతరం శిక్షణ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి శిక్షణ కార్యక్రమ కో ఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరశయ్య , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. లక్ష్మీనారాయణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ ,ఇఇఘ అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి నుంచి కాంగ్రెస్ నేత సోనియా గాంధీ డిశ్చార్జ్



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి నుంచి సోనియా గాంధీ డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ నెల 24న అస్వస్థత కారణంగా ఆమెను ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. వైద్యులు కొన్ని రోజులపాటు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందించారు. చికిత్సకు ఆమె శరీరం సానుకూలంగా స్పందించడంతో ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది.సోనియా పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆమె అభిమానులు, పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ"600 కోట్ల లాభం

**--జిల్లా కలెక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి : మార్చి 31 నేటి శుభోదయ:రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో దాదాపు 300కోట్ల మంది మహిళలు ప్రయాణించారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ"600 కోట్ల ఆర్థిక లాభం చేకూరిందని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యాలలో చెరువు వ్యాపారస్తులు నెలకు రూ"1000 నుండి రూ" 2000 వరకు వాద చేసుకుంటూ కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నారని కొనియాడారు. నగర మేయర్ గుండు సుధారాణి కార్యక్రమంలో పాల్గొని ఉచిత బస్సు సేవలు వినియోగిస్తున్న మహిళలు,విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్టీసీ అధికారులు,వివిధ డివిజన్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అండగా ఉంటాం - మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: పసుపు రైతులకు ఊరటనిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ మార్కెట్కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు.

## కాసువాగు భూములపై రైతులతో కేఎల్ఆర్ సమీక్షా

**రెవెన్యూ, పోలీస్ అధికారులతో వివరాలు తెలుసుకున్న కిచ్చెన్న**

**కోర్టు కేసులపై ఆరా**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 31:)మహేశ్వరం నియోజకవర్గం చ జిహెచ్ఎంసి పరిధి బాలాపూర్ మండలం నాదర్ గుల్ గ్రామంలోని సర్వే నెంబర్ 613 భూముల సమస్యపై రైతులతో కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడారు.ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి ఎస్సీ, బీసీ రైతులు... తమ గోడును వెళ్లబోసుకున్నారు.ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన భూములను ప్రైవేట్ బడా బాబులు కబ్జాలు చేస్తున్నారని... తమ అవసరాలను ఆసరా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని నాదర్ గుల్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాసువాగు రైతులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డి. వేణు**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మార్చి-31, నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో జరగబోయే మహనీయుల జయంత్యుత్సవాలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్ లో జయంతోత్సవాలకు సంబంధించి కార్యనిర్వహణ పై సమావేశాన్ని అదనపు కలెక్టర్ డి వేణు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ.....ఏప్రిల్ 5న డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా మహనీయుల జీవిత చరిత్రను, వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటిచెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రచారంలో భాగంగా కరపత్రాలు, గోడ పత్రికల ముద్రణతో పాటు ప్రధాన కూడళ్లలో విగ్రహాల అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఉత్సవాల నిర్వహణలో కుల సంఘాల, ప్రతినిధులు, మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ,మండల రవీందర్, వివిధ దళిత కుల సంఘాల నాయకులు, సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో మంగళ, శని వారంలో హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహణ

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 31.:సిరికొండ మండలకేంద్రంలో పెద్ద హనుమాన్ మందిరం వద్ద ప్రతి మంగళవారం, శనివారలలో హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మంగళవారం మరియు శనివారలలో సాయంకాల సమయంలో పెద్ద హనుమాన్ మందిరం వద్ద స్వామి వారికి దీపారాధన అనంతరం పిల్లలు, పెద్దలు విచ్చేసి హనుమాన్ చాలీసా పారాయణం, శ్లోకాలు, పద్యాలుతో దాదాపు రెండు గంటల పాటు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు బచ్ మారుతి, కొక్కు రవీందర్, జంగం బాపురావు, ఐనాల ఒడ్డేన్న, బైరి నగేశ్, శ్రీకాంత్ ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గల చిన్నపిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వారే ఈ హనుమాన్ చాలీసా పారాయణాన్ని స్పష్టంగా చదివి వినిపించాడం జరుగుతున్నది తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క భక్తులు పాల్గోని హనుమాన్ చాలీసా పరాయణం పాటించాలని నిర్వాహకులు కోరడం జరిగింది.

## కేరళం ఎన్నికల్లో యూడిఎఫ్ సెంచరీ కొట్టడం ఖాయం

**-- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



కేరళం, నేటి శుభోదయ ::: కేరళం రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోగల యూడిఎఫ్ మొత్తం 140 సీట్లకు గాను 100కు పైగా సీట్లను గెలుచు కుంటుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆదూరు, అరుణ్ ముల నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గంతో అనుబంధం కలిగిన రాహుల్ గాంధీ, ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మహిళలను చైతన్యపరుస్తున్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీల ప్రచారం కారణంగా ఈ సారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా యూడిఎఫ్ పయనమవుతోందని అన్నారు. కేరళంలో తెలంగాణ రాష్ట్రం తరపున ఇప్పటికే పలువురు మంత్రులు ప్రచారంలో పాల్గొంటున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వివిధ సభల్లో పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. కేరళంలో లోక్‌సభ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజల మనసులో మార్పు వాతావరణాన్ని స్పష్టంగా చూపించాయి. ఇప్పుడు అదే ఉత్సాహంతో శాసనసభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ ఇవ్వాలని మంత్రి కోరారు. ఈసారి 100కి పైగా సీట్లు గెలవడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.గత పదేళ్లలో పాలనాపరంగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ విఫలమైందని, అదేవిధంగా బిజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలియన్స్ ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యూడిఎఫ్ మాత్రమే కేరళంను అభివృద్ధి పథంలో నడిపించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేరళంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎఐసిసి నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి మంత్రి పొంగులేటి శాలువా కప్పి స్వాగతం పలికారు.

## కేజీబీవీల్లో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ సెంటర్స్

**జీ సీ డెవలప్మెంట్ అధికారిణి కవిత**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మార్చి- 31, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి కవిత ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రత్యేక కోచింగ్ ప్రారంభిస్తున్నామని, కేజీబీవీ జూలపల్లి లో, వైద్య రంగంలో రాణించాలనుకునే విద్యార్థినుల కోసం నీట్ కోచింగ్ ,కేజీబీవీ రామగుండం లో ఇంజనీరింగ్ రంగం పై ఆసక్తి ఉన్న వారి కోసం జేఈఈ కోచింగ్ కేజీబీవీ సుల్తానాబాద్ లో ,న్యాయ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థినుల కోసం క్లాట్ కోచింగ్ ,నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, పక్కా ప్రణాళికతో కూడిన బోధన అందిస్తున్నామని , విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు, వారిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రమం తప్పకుండా మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల బాలికలకు పట్టణ విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించి, మెడికల్, ఇంజనీరింగ్, లా వంటి ప్రతిష్టాత్మక రంగాలలో వారు ప్రవేశాలు పొందేలా చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని జీసీడీఓ కవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## ఆర్.వి.ఎం మెడికల్ కళాశాలలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని.**

**వైద్య విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని అలవరుచుకోవాలి.**



గజ్వేల్ నియోజకవర్గం 31 మంగళవారం మార్చ్ 2026 : నేటి శుభోదయ:వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, బాధ్యతాయుతమైన వృత్తిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని అలవరుచుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, ఐపీఎస్ సూచించారు. ములుగు మండలం వంటిమామిడిలోని ఆర్.వి.ఎం (=ఎవీ) మెడికల్ కళాశాలలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణాపాయం సంభవిస్తుందని, అజాగ్రత్తగా వాహనాలు నడిపి అమూల్యమైన ప్రాణాలను బలి తీసుకోవద్దని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలు మరియు ఇతర వ్యసనాలకు బానిసలు కాకూడదని సిపి హితవు పలికారు. తప్పుడు మార్గంలో వెళ్తే కెరీర్ తో పాటు జీవితం కూడా నాశనమవుతుందన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒకరికొకరు స్నేహభావంతో మెలగాలని సూచించారు. వైద్య విద్యార్థులు ఒత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకోవడం సరైన నిర్ణయం కాదని ఆమె పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే సీనియర్లు లేదా అధ్యాపకులను సంప్రదించి పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం హాస్పిటల్‌లోని సీసీటీవీ మానిటరింగ్ వ్యవస్థను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. భద్రత దృష్ట్యా నిరంతరం నిఘా కొనసాగించాలని, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించేలా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు, గజ్వేల్ రూరల్ సిఐ రవిరాజు, ములుగు ఎస్ ఐ రఘుపతి, కళాశాల యాజమాన్యం, వైద్యులు మరియు సుమారు 1000 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పల్లి తండా గ్రామ పంచాయతీలో చెత్త బుట్టల పంపిణీ.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 31.:సిరికొండ మండలం సర్పల్లి తండా గ్రామ పంచాయతీలో మంగళవారం తడి పొడి చెత్త వేరు చేయడం కోసం ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, సర్పంచ్ చందర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు చెత్తను వేరు వేరుగా ఇవ్వాలని, నిబంధలను ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామని తెలిపారు.

## చికిత్స కోసం 3లక్షల ఎల్ఓసీ అందజేత

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



మంథని రూరల్, మార్చి-31, నేటి శుభోదయ: మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన అరిపెల్లి ప్రసాద్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి 3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. మూడు లక్షల ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## - పరాక్వాట్ నిషేధం ప్రజల విజయం

**- కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహణ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతుల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా అత్యంత ప్రమాదకరమైన విషపదార్థం పరాక్వాట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం ప్రజల ఆరోగ్య ఉద్యమానికి లభించిన గొప్ప విజయమని పేర్కొంటూ కృతజ్ఞత సభను నిర్వహించారు. గత 2 సంవత్సరాలుగా శ్రీరక్ష ఆరోగ్య యాత్ర ఆధ్వర్యంలో డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు (జివి) నాయకత్వంలో గ్రామీణ రైతుల్లో పరాక్వాట్ వినియోగం వల్ల కలిగే ప్రాణాపాయాలను వివరించి, అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నిరంతరంగా ఉద్యమం కొనసాగించారు. ఈ కృషి ఫలితంగానే ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని సమావేశంలో పాల్గొన్నవారు అభినందించారు.ఈ కృతజ్ఞత సమావేశంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ డి.పీ.సి. రావు, డాక్టర్ యెడుకొండలు, వాకర్స్ క్లబ్ సభ్యులు, శ్రీరక్ష సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి. ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సభలో మాట్లాడిన వారు రైతుల ఆరోగ్యం కోసం పనిచేసే ఇలాంటి ఉద్యమాలు మరింత బలపడాలని, భవిష్యత్తులో కూడా ప్రమాదకర రసాయనాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. "ప్రాణాలను కాపాడటం మా లక్ష్యం" అనే సంకల్పంతో శ్రీరక్ష ఆరోగ్య యాత్ర మరింత సేవా కార్యక్రమాలు చేపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## మహాలక్ష్మి పథకం మహోన్నతమైనది

**మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్-వైస్ చైర్మన్ సయ్యేందర్ రెడ్డి**




మంథని, మార్చి-31,నేటి శుభోదయ:టిజిఎస్ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుండి 290 కోట్ల మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి పదివేల కోట్లు ఆదా చేసుకున్న సందర్భంగా మంథని బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఎంతో మహోన్నతమైనదని మంత్రి శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉచిత బస్సు సౌకర్యాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి మహిళలల్లో ఆనందం నింపారన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వం ఆర్టీసీకి 10 వేల కోట్లు చెల్లించిందని తెలిపారు. ప్రతిరోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టిఏ మేంబర్ మంథని సురేష్, ఎలక్ట్రిసిటీ మేంబర్ శశి భూషణ్ కాశే, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ స్రవంతి, పదో వార్డ్ కౌన్సిలర్ రాజు మరియు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జయపాల్ ను అభినందించిన

**అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**



జయపాల్ ను అభినందించిన ఏలూరి ఖమ్మం, నేటి శుభోదయ ::: టి ఎన్ జి ఓస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన సందర్భంగా జడ్ ఎస్ జయపాల్ ను మంగళవారం టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడే ప్రయత్నం చేయాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే తన సమస్యగా భావించి చిత్త శుద్ధి తో కలిసి పని చేయాలి అని సూచించారు.

## కన్నీటి సముద్రమైన తిమ్మంపేట

**తమ్ముడి పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే తాటి!**

**నా నీడలా ఉండే వ్యక్తి ఇక లేడంటూ కన్నీరుమున్నీరైన తాటి వెంకటేశ్వర్లు**

**అంతిమయాత్రలో స్వయంగా డప్పు వాయించిన మాజీ ఎమ్మెల్యే**



అశ్వారావుపేట మార్చి 31 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం అక్షరం ఆగింది, పోరాటం నిలిచింది. అడవి బిడ్డల గొంతుక శాశ్వతంగా మూగబోయింది! ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ పోతుగంటి క్రాంతి అంతిమయాత్ర సోమవారం తిమ్మంపేటలో అత్యంత భావోద్వేగ భరితంగా సాగింది. తన నీడలా వెన్నంటి ఉండే వ్యక్తిని కోల్పోయిన ఆవేదనలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు కన్నీరుమున్నీరయ్యారు. పాడె మోసి డప్పు కొట్టి క్రాంతి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తాటి వెంకటేశ్వర్లు, ఆ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. అంతిమయాత్రలో రాజకీయ హోదాను పక్కన పెట్టి, ఒక అన్నగా క్రాంతి పాడెను తన భుజాన మోశారు. అనంతరం అంతిమయాత్ర పొడవునా డప్పు కళాకారులతో కలిసి డప్పు వాయిస్తూ తన ప్రియతమ అనుచరుడికి వీడ్కోలు పలికారు.నా కుడి భుజం విరిగిపోయింది ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత ఆవేదన చెందారు. క్రాంతికి నాకు మధ్య ఉన్నది కేవలం పరిచయం కాదు, అది ఒక పేగు బంధం. నేను ఎక్కడికి వెళ్లినా నా నీడలా నా వెంటే ఉండేవాడు. నా ప్రతి ప్రజా పోరాటంలో, ప్రతి కార్యక్రమంలో క్రాంతి ఉండాల్సిందే. నా కుడి భుజం లాంటి తమ్ముడిని కోల్పోయాను. ఈ లోటును ఎవరూ పూడ్చలేరు అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అడవి బాట నుండి అక్షర పోరాటం వరకు అతిపిన్న వయసులోనే పీడిత ప్రజల కోసం అడవి బాట పట్టి, తుపాకీ పట్టిన క్రాంతి జనజీవన స్రవంతిలోకి వచ్చాక అక్షరాన్ని ఆయుధంగా మలిచారని తాటి కొనియాడారు. ములకలపల్లి ప్రజల గొంతుకగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆదివాసీ జీవన విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పే క్రమంలో ఆయన పడిన తపన అజరామరమని పేర్కొన్నారు. తరలివచ్చిన జనవాహిని తమ కష్టాల్లో తోడుండే వ్యక్తి ఇక లేడన్న వార్తతో చుట్టుపక్కల గ్రామాల ఆదివాసీలు, అడవి బిడ్డలు వేలాదిగా తరలివచ్చారు. జోహార్ క్రాంతి నీ ఆశయాలు అమరం అంటూ తిమ్మంపేట వీధులు నినాదాలతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని క్రాంతికి ఘన నివాళులర్పించారు.

## కేయూ హాస్టల్‌లో ఎలుకల బెడద.. 14 మంది కరిచినా పట్టించుకోని అధికారులు

**--విద్యార్థినిల పాదాలు కొరికిన ఎలుకలు**



వరంగల్ ప్రతినిధి : మార్చి 31 నేటి శుభోదయ:వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లోని సమ్మక్క-సారక్క హాస్టల్లో 14 మంది విద్యార్థులను ఎలుకలు కరిచాయి. దీంతో విద్యార్థులు యూనివర్సిటీ హెల్త్ సెంటర్కు వెళ్లగా మందులు లేవని చెప్పడంతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎలుకల బెడద నుంచి తమను కాపాడాలని పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా వెంటనే చర్యలు చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల కంటే ఎలుకల భయమే ఎక్కువగా పట్టుకుంది.వరంగల్ కాకతీయ యూనివర్సిటీ హాస్టల్‌లో ఎలుకల బెడద వేధిస్తోంది. రాత్రి వేళ నిద్రిస్తున్న విద్యార్థులపై ఎలుకలు దాడి చేస్తున్నాయి. పలువురు స్టూడెంట్స్ కాళ్ళను కొరకడంతో వారికి గాయాలయ్యాయి. దీంతో హాస్టల్ నిర్వాహకులకు విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఇకపై ఎలుకల బెడద లేకుండా చేస్తామని హాస్టల్ నిర్వాహకులు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అటు కాలేజీలోనూ ఎలుకలు దాడి చేస్తుండటంతో యూనివర్సిటి సిబ్బందిపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. స్టూడెంట్స్‌కు ఎలుకల బెడద లేకుండా చూడాలని కోరుతున్నారు"హాస్టల్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన చెత్త కుప్పలుగా పేరుకుపోవడం కూడా ఒక కారణమని తెలిపారు. హాస్టల్ గదులు శుభ్రంగా లేకపోవడంతో ఎలుకల సంఖ్య పెరిగిపోయింది. ఎలుకలతో పాటు పాములకూ హాస్టల్లే నెలవయ్యాయని కుక్కల సంగతైతే చెప్పనక్కర్లేదు. ఇక భోజనం కోసం హాస్టళ్లకు వెళ్లి క్లాస్ రూములకు వస్తున్న సందర్భంలో పలువురు స్టూడెంట్స్ కుక్కల భయానికి గుంపులు గుంపులుగా వెళ్తున్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి హాస్టల్ గదులకు కిటికీలకు మెష్ డోర్లు బిగించాలని ఎలుకలు, పాములు, కుక్కల బెడద ను తప్పించాలని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కేయూ విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. గత కొద్ది కాలంగా మహిళా హాస్టల్స్ లో విద్యార్థినిలను ఎలుకలు కరుస్తున్నాయని అధికారులకు చెప్పాం. అయినప్పటికీ పట్టించుకోకపోవడం లేదు.



ఎలుకలకు భయపడి నిద్రపోవడం లేదు. హెల్త్ సెంటర్ కి వెళ్లితే.. టీటీ కానీ ఫస్ట్ ఎయిడ్ మెడిసిన్స్ అందుబాటులో ఉండకపోవడంతో చేసేదేమి లేక బయట హాస్పిటల్ లో చికిత్సకి వెళ్తున్నట్టు దాదాపు రెండు, మూడు వేల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కేయూ అధికారులు దృష్టి సారించి ఇప్పటికైనా దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్స్ లో నివాసముంటూ చదువుకుంటున్న విద్యార్థినిల సమస్యలను పరిష్కరించి వారి భవిష్యత్ పట్ల ప్రోత్సహించాలని కోరుతున్నారు."

## పోషణ అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- రాష్ట్ర మహిళా ,శిశు, సంక్షేమ శాఖ సెక్రెటరీతో భేటీ అయిన ప్రొఫెసర్ కోదండరాం**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్క రించాలంటూ మంగళవారం స్థానిక సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్ తో ప్రొఫెసర్ కోదండరాం భేటీ అయ్యారు. రాష్ట్రంలో పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలైనటువంటి ఉద్యోగ భద్రత, కాంట్రాక్ట్ రెన్యువల్ పొడిగింపు, జీతభత్యాలు పెంపు,హెల్త్ ఇన్సూరెన్స్, శాఖలోని మెటర్నటీ సెలవల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై పోషణ అభియాన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పొనుగోటి సంపత్ నేతృత్వంలో పలు సమస్యలపై కోదండరాం చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ దేశంలోనే పోషణ అభియాన్ పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని, ఈ యొక్క పథకం అమలుకై , అంగనవాడి కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న పోషణ అభియాన్ సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మారుతున్న కాలానుగుణంగా వారి జీతభత్యాలు పెంపుదలకు కృషి చేయాలని, క్రమం తప్పకుండా వారి యొక్క కాంట్రాక్టు క్రమబద్ధీకరణ పొడిగించాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య భద్రతతో కూడిన ప్రభుత్వ పాలసీలు అమలుపరిచే విధంగా ప్రణాళిక రూపొందించాలని, పని భారం పెరగకుండా మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలంటే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు సిబ్బందికి అందజేసినట్లయితే అంగన్వాడి సేవలు సులభతరం అవుతాయని కోదండరాం తెలిపారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం రాష్ట్రంలో పోషణ అభియాన్ పథకం పగడ్బందీగా అమలు అవుతుందని, క్షేత్రస్థాయిలో పోషణ అభియాన్ సిబ్బంది అందిస్తున్న సేవల ఆధారంగానే దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి నీతి అయోగ్ ద్వారా ప్రత్యేకమైన గుర్తింపు లభించింది అని, ఉద్యోగుల కాంట్రాక్ట్ రెన్యూవల్ విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ పోర్టల్ లో సాంకేతిక సమస్య ఏర్పడడంతో ఈ ఆర్థిక సంవత్సరం కాంట్రాక్ట్ క్రమబద్ధీకరణ కొద్దిగా ఆలస్యం జరిగిందని, ఈ రెండు మూడు రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ఉద్యోగుల జీతభత్యాల పెంపునకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతిపాదనను పంపించడం జరిగిందని అది త్వరలో అమలు పరుస్తామని, ప్రతి ఉద్యోగికి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి అతి తక్కువ ప్రీమియంతో కూడిన హెల్త్ పాలసీ వర్తించే విధంగా, ఆ యొక్క మొత్తం కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని, అంగనవాడి టీచర్లకు అందజేస్తున్న మొబైల్ సేవలను పోషణ అభియాన్ సిబ్బందికి కూడా అందే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని, పోషణ అభియాన్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అంగనవాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల నాణ్యతలను పర్యవేక్షిస్తూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు ప్రత్యేక నివేదిక తయారుచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని అనిత రామచంద్రన్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో పోషణ అభియాన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొనుగోటి సంపత్, రాష్ట్ర కార్యదర్శులు నాగులవంచ సతీష్, శైలజ, సరిత తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

**సిసి రోడ్,సీసీ కెమెరాలు ప్రారంభించిన:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



రాజేంద్ర నగర్,మార్చి31(నేటి శుభోదయ):గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం శంషాబాద్ మండలం చౌదరిగుడా గ్రామంలో 39 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు,సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి 39 లక్షల నిధులు మంజూరు చేశానన్నారు.సీసీ రోడ్డు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్విరాజ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు చంద్రారెడ్డి,గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం,నర్కూడ సర్పంచ్ శేఖర్,ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్,వార్డు సభ్యుడు తాళ్ల జయమ్మ,బక్క రాజు,కుమ్మరి అరుణ,మామిళ్ళ కవిత,మల్చలం మోహన్ రావు,మల్చలం మంజుల,పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు,గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్,శివాజీ,శ్రీనివాస్ గౌడ్,మల్లేష్,మహేందర్ ముదిరాజ్,ఆనంద్,ఆంజనేయులు,పొగాకు మల్లేష్,ప్రభాకర్,నరేష్,ప్రసాద్,బిక్షపతి,శ్రీనివాస్,మహేష్,మహాత్మ,రమేష్,శ్రీకాంత్,ప్రశాంత్,వివిధ గ్రామ సర్పంచ్లు,ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోపోనిక్ గాంజా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..



రాజేంద్రనగర్,మార్చి 31(నేటి శుభోదయ):విదేశాల నుంచి హైదరాబాద్కు వస్తున్న ప్రయాణికులు అనుమానస్పదంగా కనిపించడంతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు తనిఖీలు చేయడం జరిగిందన్నారు.వివరాల్లోకి వెళ్తే..బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్న డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పట్టుబడ్డ నిందితుల వద్ద 24.45 కిలోల హైడ్రోపోనిక్ (గాంజా)గుర్తించిన డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అనుమానంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించిన డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు నిందితుల లగేజీ బ్యాగేజ్ లో ఆకుపచ్చని రంగులో ప్యాకేట్లు కనిపించాయి.వాటిని స్వాధీనం చేసుకుని టెస్ట్ చేయగా హైడ్రోపోనిక్ (గంజా)గా తేలింది హైడ్రోపోనిక్ (గాంజా) స్వాధీనం చేసుకున్న డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ ఆధికారులు విచారణ చేపట్టారు.పట్టుబడ్డ హైడ్రోపోనిక్ విలువ 8.9 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.

## బుద్వేల్లో ఉద్రిక్తత. ఈస్టర్ వేడుకల స్థలంలో యూనివర్సిటీ ప్రహరీ నిర్మాణం..అడ్డుకున్న స్థానికులు




రాజేంద్రనగర్, మార్చి 31 (నేటి శుభోదయ):బుద్వేల్ గ్రామంలోని ఈస్టర్ వేడుకల నిర్వహణ స్థలం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది.గత 70 ఏళ్లుగా క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలు జరుపుకుంటున్న స్థలంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులు ప్రహరీ గోడ నిర్మాణానికి పూనుకోవడంతో స్థానిక క్రైస్తవులు,గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.ఘటన వివరాలు: దశాబ్దాల కాలంగా సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుగుతున్న స్థలాన్ని యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చే క్రమంలో అధికారులు గోడ నిర్మించే ప్రయత్నం చేశారు.అయితే,రాబోయే ఈస్టర్ పండుగను దృష్టిలో ఉంచుకుని,తమకు కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగంలోకి కార్తీక్ రెడ్డి..విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ బీఆర్ఎస్ (గతంలో టీఆర్ఎస్) ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన వస్తున్న సమాచారం అందుకున్న యూనివర్సిటీ అధికారులు,నిర్మాణ పనులను నిలిపివేసి అక్కడి నుండి వెళ్ళిపోయారు.స్థానికుల వాదన..దాదాపు 70 ఏళ్లుగా మేము ఇక్కడే ప్రార్థనలు,వేడుకలు చేసుకుంటున్నాము.పండుగ వేళ కావాలని అధికారులు మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు.అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసుల మోహరింపు..నిరసనకారులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజేంద్రనగర్ పోలీసులు బలగాలను భారీగా మోహరించారు.

## ఎం ఎం సి పరిధిలో కమిషనర్ పర్యటన

**ఎమ్మెల్సీ పరిధిలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు**

**కాప్రా, నాచారం సర్కిల్ల వార్డు ఎంటమాలజీ**

**సూపర్వైజర్ లతో ఎం ఎం సి కమిషనర్ పర్యటన**

**సూపర్వైజర్ లతో పాటు పాల్గొన్న సీనియర్**

**ఎంటమాలాజిస్టు, కాప్రా, నాచారం డిప్యూటీ కమిషనర్లు**



హైదరాబాద్ మార్చ్ 31 (నేటి శుభోదయ) మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాప్రా, నాచారం సర్కిల్ల వార్డు ఎంటమాలజీ సూపర్వైజర్ లతో కమిషనర్ ఎం ఎం సి వినయ్ క్రిష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. కమిషనర్ వార్డు సూపర్వైజర్ లతో మాట్లాడుతూ ఉదయం హాజరు నమోదు మొదలు విధులు పూర్తి అయ్యే వరకు రోజువారీ విధులను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు ప్రతి ఇంటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట దోమల నివారణ కెమికల్ స్ప్రే చేయాలని ఆదేశించారు. యాంటీ లార్వా ఆపరేషన్ మరియు ఫాగింగ్ ఎలా చేస్తున్నారో అడిగి ఇంకా మెరుగుపరచాలని సూచనలు చేశారు. చెరువులలో గుర్రపు డెక్క తొలగించడం, గంబూసియా చేపలను వదలడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సేవలు చేయడం ప్రభుత్వ ఆదేశాలు పాటించడం అధికారుల విధినిర్వాహన అని, విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం చేసిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎం ఎం సి కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డితో పాటు సీనియర్ ఎంటమాలాజిస్టు మాధవరెడ్డి, నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానందం, కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

**తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు:తోకల శ్రీనివాస్ రెడ్డి.**

**తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోకల శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా సన్మానించిన కార్యకర్తలు,నాయకులు.**



రాజేంద్రనగర్,మార్చి 318నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న ఆరుగారింటిల పథకలు అమలు చేసేంతవరకు పోరాటం చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్ర నగర్ నియోజక వర్గ



ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసనికి రాజేంద్ర నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు విచ్చేసి శాలువ పూల మాలలతో సత్కరించి ఘనంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర బిజెపి పార్టీ తన పై నమ్మకుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు బీజేపీ



పార్టీ ముఖ్య నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో సంస్థగతంగా బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు,వివిధ మోర్చాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఆయన నివాసానికి విచ్చేసి అభినందించారు.

## రోడ్ల మీదా వాహనాలు నిలుపరాదు

**. మున్సిపల్ కమిషనర్ మనోహర్. సీఐ రాజు గౌడ్**



మంథని,మార్చి -31, నేటి శుభోదయ: మంథని పట్టణం లోని ప్రధాన రహదారి మీదా వాహనాలు నిలిపినచో కఠిన చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు గౌడ్, ఎస్సై రమేష్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో కలిసి ప్రధాన రహదారి వెంట తిరుగుతూ బైక్ మెకానిక్ లకు దుకాణదారుల యజమానులకు రోడ్లమీద వాహనాలు నిలిపినచో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల కార్యక్రమం వికారాబాద్ బస్టాండ్




నేటి శుభోదయ వికారాబాద్ 31 మార్చి :వికారాబాద్ బస్టాండ్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఈ పథకం ద్వారా భారీగా లబ్ధి పొందిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. అదనపు కలెక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చాపలశ్రీనివాస్ ముదిరాజ్, ఆర్టీఐ సభ్యుడు జాఫర్, డిపో మేనేజర్ నమ్రతతో పాటు ప్రయాణికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణాన్ని వినియోగిస్తూ తరచూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే లాయల్ మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేశారు. మహిళల ప్రయాణ సౌకర్యం పెరిగిందని అధికారులు తెలిపారు. సభలో మాట్లాడుతూ స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో మెజారిటీ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలను కొనసాగిస్తోందన్నారు. స్వంత ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.ఆర్థిక పరిస్థితులు మెరుగైన తరువాత మహిళలకు నెలకు ₹2,500 ఆర్థిక సహాయం, స్కూటీ, తులం బంగారం వంటి హామీలను కూడా అమలు చేస్తామని చెప్పారు. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను ఆర్థికంగా బలపరచాలనే లక్ష్యంతో పథకాలు అమలు చేస్తోందని, ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు.

## అశ్రునయనాల మధ్య ఆదివాసీ క్రాంతి విరామం

**గుండెపోటుతో మాజీ మావోయిస్టు, సీనియర్ జర్నలిస్ట్ మృతి**




అశ్వారావుపేట మార్చి 31 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అడవి బిడ్డల గొంతుక మూగబో యింది. విప్లవ పంథాలో నడిచినా, కలం పట్టి కథనం రాసినా, నిరంత రం అట్టడుగు వర్గాల సంక్షేమం కో సమే పరితపించిన పోతుగంటి క్రాంతి (45) సోమవారం గుండె పోటుతో కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆయన మరణవార్త విని మండల ప్రజలు, పాత్రికేయ లోకం దిగ్భ్రాంతికి లోనయ్యారు. విప్లవ పథంనుండిఅక్షర యజ్ఞంవరకు చిన్నతనం నుండే కమ్యూనిజం భావజాలంతో పెరిగిన క్రాంతి, తొ లుత సీపీఐ (ఎంఎల్) న్యూడెమో క్రసీ పార్టీలో చురుగ్గా పనిచేశారు. అనంతరం మావోయిస్టు పార్టీలో చేరి ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం లో సుదీర్ఘకాలం గెరిల్లా ఉద్యమం లో పాలుపంచుకున్నారు. అరెస్ట యిన అనంతరం జనజీవన స్రవం తిలో కలిసిన ఆయన, సమాజంలో ని సమస్యలను ఎత్తిచూపేందుకు పత్రికా రంగాన్ని వేదికగా చేసుకు న్నారు. జర్నలిస్టుల పెన్నిధి.. ఆదివాసీల వారధిప్రస్తుతం 'దిశ' దినపత్రికలో పనిచేస్తున్న క్రాంతి, ములకలపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారు. జ ర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ భవన ని ర్మాణం, తోటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాల సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఆదివాసీ గొం తుకగా'ఆదివాసీ జీవన విధానం' యూట్యూబ్ ఛానల్ ద్వారా అడవి బిడ్డల ఆచారాలను, వారి కష్టనష్టా లను బాహ్య ప్రపంచానికి పరిచ యం చేశారు.కేవలం జర్నలిస్టుగా నే కాకుండా,అనేక సేవా కార్యక్రమా ల ద్వారా ఆదివాసీ కుటుంబాలకు అండగా నిలిచారు. క్రాంతి మరణం అడవి బిడ్డలకు ఒక బలమైన గొం తును దూరం చేసింది. ఆయన ఆ శయాలను ముందుకు తీసుకెళ్లడ మే ఆయనకు మనం ఇచ్చే నిజమై న నివాళి. పలువురు ప్రముఖుల సంతాపం. ముగిసిన పోరాట యా త్ర కొండకోనల్లో తిరుగుతూ ఆదివా సీల జీవన ప్రమాణాలను అధ్యయ నం చేసిన ఆ పరిశోధనాత్మక హృ దయం నేడు ఆగిపోయింది. ఆయ న మృతితో తిమ్మంపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నా యి. క్రాంతి మృతికి రాజకీయ నా యకులు, పౌర సమాజం మరియు పాత్రికేయ మిత్రులు ఘనంగా నివా ళులు అర్పిస్తున్నారు.

## అశ్వారావుపేట పోలీసులు ట్రాఫిక్ నియమాలపై భారీ అవగాహన సదస్సు

**" కార్యక్రమంతో రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి**

అశ్వరావుపేట మార్చి 31 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట నియోజకవర్గంఅశ్వారావుపేటలో ట్రాఫిక్ నియ మాలపై ప్రజల్లో అవగాహన పెం పొందించేందుకు పోలీసులు "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమం భాగం గా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సును నిర్వహించారు. రోజురో జుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదా ల నేపథ్యంలో ప్రజల్లో బాధ్యతా యుత డ్రైవింగ్ అలవాట్లు పెం పొందించాల్సిన అవసరాన్ని గు ర్తించిన పోలీసులు ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం విశేషం.ఈ సదస్సులో అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై అఖిల ప్రధానంగా పాల్గొని ప్రజలకు, వి ద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రా ముఖ్యతను వివరించారు. కార్యక్ర మానికి పెద్ద సంఖ్యలో స్థానిక యు వత, వాహనదారులు, స్థానిక ప్రజ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మా ట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎ క్కువగా నిర్లక్ష్యం వల్లనే జరుగు తున్నాయని పేర్కొన్నారు. వాహ నం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివా రించవచ్చన్నారు. ముఖ్యంగా ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ ధరిం చడం, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్ప నిసరిగా పెట్టుకోవడం జీవరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వేగంగా వాహనం నడ పడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వేగ నియం త్రణ చాలా ముఖ్యం అని స్పష్టం చేశారు.అదేవిధంగా ఎస్సై అఖిల మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్ర మాదకరమని, అలాంటి చర్యలు కఠిన శిక్షలకు దారి తీస్తాయని హె చ్చరించారు. మొబైల్ ఫోన్ ఉప యోగిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల డ్రైవర్ దృష్టి మరలిపోతుందని, అది ప్రమాదాలకు ప్రధాన కారణ మవుతుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, జీబ్రా క్రా సింగ్ వద్ద పాదచారులకు మార్గం ఇవ్వడం వంటి అంశాలను ప్రతీ ఒ క్కరూ పాటించాలన్నారు.

# అడవి బిడ్డల గొంతుక మూగబోయింది!

**విప్లవ వీరుడు క్రాంతి కి జన నీరాజనం!**

**సొంత గ్రామం తిమ్మంపేటలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు!**

**తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, జర్నలిస్టులు, రాజకీయ ప్రముఖులు**

**డప్పు కొట్టి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**

అశ్వారావుపేట మార్చి 31 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం విప్లవ పథంలో తుపాకీ పట్టినా జనజీవన స్రవంతిలో కలం పట్టి కథనం రాసినా ఆయన లక్ష్యం ఒక్కటే, అది అట్టడుగు వర్గాల సంక్షేమం. అడవి బిడ్డల కష్టనష్టాలను బాహ్య ప్రపంచానికి చాటిచెప్పిన ఆదివాసీల వారధి, సీనియర్ జర్నలిస్ట్ పోతుగంటి క్రాంతి (45) అంతిమయాత్ర సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. గుండెపోటుతో ఆయన ఆకస్మిక మృతి చెందడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

### ప్రజా వెల్లువలా అంతిమయాత్ర

క్రాంతి భౌతికకాయాన్ని కడసారి వీక్షించేందుకు తిమ్మంపేట గ్రామం జనసముద్రమైంది. విప్లవోద్యమ కాలం నాటి పరిచయాలు, జర్నలిస్టుగా సంపాదించుకున్న మిత్రబృందం, ఆయన సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ఆదివాసీ కుటుంబాలు వేలాదిగా తరలివచ్చాయి. జోహార్ క్రాంతి అంటూ మిన్నంటిన నినాదాల మధ్య అంతిమయాత్ర సాగింది.

### ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులు

ఈ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని క్రాంతికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా డప్పు కొట్టి, నృత్యం చేస్తూ క్రాంతి పోరాట పటిమను స్మరించుకోవడం అందరినీ కదిలించింది. రాజకీయ పక్షాలు సిపిఎం నాయకులు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ నాయకులు నూప భాస్కర్, కొర్సా రామకృష్ణ, కిషోర్, అలాగే న్యూడెమోక్రసీ నాయకులు చంద్రారెడ్డి (సాగర్) బృందం క్రాంతికి జోహార్లు అర్పించారు. దిశ పత్రిక రాష్ట్ర టీం సభ్యులు, ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు భారీ సంఖ్యలో హాజరై తమ ప్రియతమ మిత్రుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. చిన్నతనం నుంచే కమ్యూనిజం భావజాలంతో పెరిగిన క్రాంతి, తొలుత న్యూడెమోక్రసీలో, అనంతరం మావోయిస్టు పార్టీలో చేరి దండకారణ్యంలో సుదీర్ఘకాలం గెరిల్లా పోరాటం చేశారు. అనంతరం ప్రజాజీవనంలోకి వచ్చి జర్నలిజం వైపు మళ్లారు. ప్రస్తుతం 'దిశ' పత్రికలో పనిచేస్తూ ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, భవన నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేశారు. ఆదివాసీ జీవన విధానం యూట్యూబ్ ఛానల్ ద్వారా గిరిజనుల ఆచారాలను ప్రపంచానికి పరిచయం చేసిన పరిశోధనాత్మక హృదయం నేడు ఆగిపోయింది. కొండకోనల్లో తిరుగుతూ అడవి బిడ్డల సమస్యలపై ఆయన రాసిన కథనాలు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయి. ఆయన మరణంతో ఆదివాసీలు ఒక బలమైన గొంతుకను కోల్పోయారు. క్రాంతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు.